మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.mananationalistvoice.com epaper.mananationalistvoice.com

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు
వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 114 | 21 శనివారం,మార్చి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ట, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం




- రెవెన్యూ వ్యయం.. రూ.2,34,406 కోట్లు
- మూలధన వ్యయం.. రూ.47,267 కోట్లు
- ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు
- 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షలతో జీవిత బీమా
- జీవిత బీమా పథకానికి రూ.4 వేల కోట్లు కేటాయింపు
- విద్య, నైపుణ్యాభివృద్ధి రూ. 26,674 కోట్లు కేటాయింపు
- వ్యవసాయ శాఖకు రూ.23,179 కోట్లు
- విద్యుత్ శాఖకు రూ.21,285 కోట్లు
- పౌరసరఫరాల శాఖకు రూ.7,366 కోట్లు
- పశుసంవర్ధక శాఖకు రూ.1,529 కోట్లు
- విద్యా శాఖకు రూ.26,674 కోట్లు
- వైద్య శాఖకు రూ.13,679 కోట్లు
- కార్మిక శాఖకు రూ.998 కోట్లు
- మహిళ, శిశు సంక్షేమ శాఖకు రూ.3,143 కోట్లు
- ఎస్సీ సంక్షేమం.. రూ.11,784 కోట్లు,
- ఎస్టీ సంక్షేమం.. రూ.7,934 కోట్లు
- బీసీ సంక్షేమం.. రూ.12,511 కోట్లు
- మైనార్టీ సంక్షేమం.. రూ.3,769 కోట్లు
- ఉపకార వేతనాలకు రూ.4,343 కోట్లు
- యంగ్ ఇండియా స్కూళ్లకు రూ.5 వేల కోట్లు
- మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్.. రూ.1500 కోట్లు
- మహాలక్ష్మి పథకం.. రూ.4,305 కోట్లు
- ఇందిరమ్మ ఇళ్లు.. రూ.5,500 కోట్లు, చేయూత పథకం.. రూ.14,861 కోట్లు,
- రైతు భరోసా.. రూ.18 వేల కోట్లు
- అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,మార్చి20నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2026-27 తెలంగాణ బ్జడెట్‌లో 'ప్రజా క్షేమం సామాజిక న్యాయం' అనే నినాదంతో ముందుకు సాగింది. సంక్షేమం, మౌలిక సదుపాయాలకు సమ ప్రాధాన్యతనిస్తూ, వ్యవసాయం, విద్య, మౌళిక సదుపాయాలు తదితర రంగాలకు భారీగా నిధులు కేటాయించారు. ఈ బడ్జెట్‌లో వ్యవసాయం, విద్య, ప్రజా క్షేమం, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసింది సర్కార్. దేశంలోనే తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్ 1 స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి స్పష్టం చేశారు. '

మిగతా 2లో

## ఆరు గ్యారెంటీలపై నిలదీస్తూనే ఉంటాం

### గన్ పార్క్ వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన

### ప్లకార్డులతో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శన


2లో



## అంతర్జాతీయ ప్రమాణాలతో విపత్తుల శిక్షణా కేంద్రం

### డిజాస్టర్ మేనేజిమెంట్‌పై మంత్రి పొంగులేటి సమీక్ష

**హైదరాబాద్,మార్చి 20 నేషనలిస్ట్ వాయిస్**

అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం సంబంధిత విభాగాల నుంచి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసుకొని కార్యాచరణ రూపొందిం చాలని సూచించారు. దీనిపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలకు విపత్తు నిర్వహణపై ఒకే విధమైన శిక్షణను అందించడం, శాస్త్రీయ పద్ధతుల ద్వారా ప్రాణ నష్టాన్ని, ఆర్థిక నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించడం, క్షేత్రస్థాయిలో, ముఖ్యంగా జిల్లాల్లో విపత్తులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడం.



## ఆరు గ్యారెంటీలకు సమాధి కట్టారు

- బడ్జెట్ కేటాయింపులు అధ్వాన్నం
- మహిళల పెన్షన్‌పై మాట్లాడని బడ్జెట్
- పేదలపట్ల చిత్తశుద్ధి లేని బడ్జెట్ ఇది
- భట్టి కేటాయింపులపై హరీష్ రావు పెదవివిరుపు

**హైదరాబాద్, మార్చి20 నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ బడ్జెట్‌పై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు పెదవి ఃురిచారు. ఇదొక ఝూటా బ్జడెట్ అని, బోగస్ బడ్జెట్ అని ఆయన మండిపడ్డారు. ఈ బడ్జెట్‌తో ప్రభుత్వం అన్ని వర్గాల వారిని మోసం చేసిందని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలను, ఆర్టీసీ కార్మికుల సమస్యలను, నిరుద్యోగల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. వృద్ధులకు, వికలాంగులకు ఇచ్చిన పించన్ పెంపు హామీలను కూడా సర్కారు మరిచిపోయిందని ఎద్దేవా చేశారు. మహిళలకు నెలకు రూ.2,500 పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇందులో సకలజనుల దక్కింది గుండు సున్నా తప్ప ఏమీ లేదని హరీష్‌రావు విమర్శించారు.

మిగతా 2లో

## మరోమారు పెరిగిన బంగారం ధరలు

### పదిగ్రాముల బంగారంపై 650 పెరుగుదల

### లాభాలతో మొదలైన స్టాక్ మార్కెట్లు


2లో



## వాతావరణ పరిస్థితులపై రైతులను అప్రమత్తం చేయాలి

### అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి,మార్చి 20నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులపై రైతులకు, ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తూ, అప్రమత్తం చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. తద్వారా పంట నష్టం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని, పంట నష్టం జరిగినప్పుడు పూర్తిస్థాయిలో వివరాలు సేకరించాలని చెప్పారు.

మిగతా 2లో

# జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రపంచ నీటి దినోత్సవం

## నీటిని పొదుపుగా వాడుకోవాలని పిలుపు

**హుజూరాబాద్ మార్చి 20 నేషనలిస్ట్ వాయిస్**

ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కందుగుల గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలవికాస హుజూరాబాద్ ఏరియా ఇంచార్జ్ పిలుపు మేరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నీటి పొదుపు, నీటి నిల్వల పెంపుదలపై విద్యార్థులకు, గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముప్పు మహేష్ మాట్లాడుతూ.. ప్రకృతి ప్రసాదించిన నీటిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పొదుపు చేయాలని కోరారు. గ్రామంలో ఎక్కడైనా నీటి సరఫరా లీకేజీలు ఉంటే వెంటనే సరిచేస్తామని, భూగర్భ జల మట్టం పెంచేందుకు అవసరమైన చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి ఇంట్లోనూ నీటి పొదుపు ఒక అలవాటుగా మారాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎం) సంజీవరెడ్డి గారు మరియు ఇన్చార్జి మమత గారు మాట్లాడుతూ.. బాలవికాస సంస్థ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. ముఖ్యంగా కేవలం ఒక్క రూపాయికే స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తూ నిరుపేదలకు ఎంతో మేలు చేస్తున్నారని, సేవా సంస్థలలో బాలవికాస అగ్రగామిగా నిలుస్తోందని ప్రశంసించారు.

**ముఖ్య అంశాలు:**

నీటిని వృథా చేయకుండా భవిష్యత్ తరాలకు అందించడం మన బాధ్యత. భూగర్భ జలాలను పెంచేందుకు ఇంకుడు గుంతలు, నీటి నిల్వ పద్ధతులు పాటించాలి. బాలవికాస సంస్థ ద్వారా అందుతున్న తక్కువ ధర నీటి సదుపాయాన్ని వినియోగించుకోవాలి. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మండ సతీష్, వార్డు సభ్యులు అరణ్య విజయ్, గ్రామ పెద్దలు మొద్దుల సాంబయ్య, బాలవికాస కోఆర్డినేటర్లు రజిత, హైమావతి, కళ్యాణి, అలాగే పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, నజీమా మరియు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్

మొదటి పేజీ తరువాయి

మేం పాలకులం కాదు.. ప్రజలకు సేవకులం' అని భట్టి విక్రమార్క తెలిపారు. రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అంబేద్కర్ అడుగు జాడల్లోనే పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. అటు శాసనమండలిలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్ అంటే అంకెల చుట్టూ తిరగడం కాదని, అభివృద్ధి సంఖ్యలను ఆవిష్కరించ డమని భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా తాము చేస్తున్న కృషికి బడ్జెట్ తార్కాణమని, గత రెండేళ్ల అభివృద్ధి ఇందుకు నిదర్శనమని అన్నారు. మొత్తం బడ్జెట్.. రూ.3,24,234 కోట్లు కాగా, అందులో రెవెన్యూ వ్యయం.. రూ.2,34,406 కోట్లు, మూలధన వ్యయం.. రూ.47,267 కోట్లుగా చూపారు. బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు పరిశీలిస్తే.. 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షలతో జీవిత బీమా.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి రూ.4 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు కేటాయించారు. బడ్జెట్ లో 5 కీలక రంగాలకు భట్టి ప్రాధాన్యతనిచ్చారు. వ్యవసాయం, రైతు సంక్షేమం రూ. 23,179 కోట్లు కేటాయించారు. రైతులకు పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా, పంట బీమా, రుణమాఫీ పథకాలకు తెలంగాణ బడ్జెట్లో అగ్రతాంబూలం ఇచ్చారు. సన్న రకం వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి సారించారు. సర్కారు విద్యారంగానికి భారీగా నిధులు కేటాయించింది. విద్య, నైపుణ్యాభివృద్ధి రూ. 26,674 కోట్లు కేటాయించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పేరిట అంతర్జాతీయ ప్రమాణాలతో గురుకుల పాఠశాలల నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీతో యువతకు ఉపాధి కల్పించేందుకు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లకు భారీగా నిధులు కేటాయించారు. ప్రజా పాలన - ఆరు గ్యారెంటీలకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి (200 యూనిట్ల ఉచిత విద్యుత్), రూ. 500 కే గ్యాస్ సిలిండర్ వంటి ఆరు గ్యారెంటీల అమలుకు అవసర మైన నిధులను పుష్కలంగా కేటాయించారు.. మౌలిక సదుపాయాలకు గాను మూలధన వ్యయం రూ. 47,267 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో రోడ్లు, భవనాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా శాశ్వత ఆస్తుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చారు. గత పాలనలో ఆగిపోయిన పనులను పూర్తి చేయడంపై దృష్టి పెట్టారు. సామాజిక భద్రత లోబీమా పథకాలను చేర్చారు. ప్రతి పేద కుటుంబానికి ధీమా కల్పించేందుకు 'ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకం' కింద రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించడం ఈ బడ్జెట్‌లో ఒక కీలక అడుగుగాభావించాలి. జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు చేస్తారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రకటించారు. ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు అల్పాహారం అందిస్తారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత ఆరోగ్య భద్రత పథకం. ప్రతి ఉద్యోగికి డిజిటల్ హెల్త్ కార్డు అందచేస్తారు. ఐటీఐ, ఏటీసీల్లో చదివే విద్యార్థులకు నెలకు రూ.2 వేల ఉపకారవేతనం ఇస్తారు. రూ.73,383 కోట్ల కొత్త రుణాలకు ప్రతిపాదన చేపట్టారు.. కేటాయింపులను పరిశీలిస్తే.. వ్యవసాయ శాఖకు రూ.23,179 కోట్లు, విద్యుత్ శాఖకు రూ.21,285 కోట్లు, పౌరసరఫరాల శాఖకు రూ.7,366 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.1,529 కోట్లు, విద్యా శాఖకు రూ.26,674 కోట్లు, వైద్య శాఖకు రూ.13,679 కోట్లు, కార్మిక శాఖకు రూ.998 కోట్లు, మహిళ, శిశు సంక్షేమ శాఖకు రూ.3,143 కోట్లు, పర్యాటక రంగానికి రూ.1,224 కోట్లు, ఎస్సీ సంక్షేమం.. రూ.11,784 కోట్లు, ఎస్టీ సంక్షేమం.. రూ.7,934 కోట్లు, బీసీ సంక్షేమం.. రూ.12,511 కోట్లు, మైనార్టీ సంక్షేమం.. రూ.3,769 కోట్లు, కల్యాణ లక్ష్మి పథకం.. రూ.3,683 కోట్లు, ఉపకార వేతనాలకు రూ.4,343 కోట్లు, యంగ్ ఇండియా స్కూళ్లకు రూ.5 వేల కోట్లు, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్.. రూ.1500 కోట్లు, ఉస్మానియా యూనివర్సిటీ కి రూ.వెయ్యి కోట్లు, మెట్రో రైలు ఫేజ్-2.. రూ.600 కోట్లు, మహాలక్ష్మీ గ్యాస్ సబ్సిడీ పథకం.. రూ.723 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ.. రూ.1143 కోట్లు, గృహజ్యోతి పథకానికి రూ.2,080 కోట్లు, వ్యవసాయ ఉత్పత్తులకు బోనస్.. రూ.3500 కోట్లు, మహాలక్ష్మి పథకం.. రూ.4,305 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు.. రూ.5,500 కోట్లు, చేయూత పథకం.. రూ.14,861 కోట్లు, రైతు భరోసా.. రూ.18 వేల కోట్లు, ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు కేటయిస్తున్నట్లు భట్టి ప్రకటించారు.

# ఆరు గ్యారెంటీలకు సమాధి కట్టారు

మొదటి పేజీ తరువాయి

అంకెలగారడీ, మాటల గారడీ తప్ప ప్రభుత్వానికి పేదలపట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదనే విషయం ఈ బడ్జెట్ ద్వారా అర్థమవుతోందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు ప్రజలకు అభయహస్తమని హామీ ఇచ్చారని, ఇప్పుడు మూడో బడ్జెట్‌లో కూడా రిక్తహస్తమే మిగిల్చారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లు కాలేదుగానీ మూడున్నర లక్షల కోట్లు అప్పులు చేసిందని, తెచ్చిన ఆ అప్పుతో ఏం చేశారని ప్రభుత్వాన్ని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెడితే.. కాంగ్రెస్ తన రెండున్నరేళ్ల పాలనలో వెనుకపడేసిందని హరీష్‌రావు విమర్శించారు. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా భట్టి అంబేద్కర్ సూక్తులు, రాజ్యాంగ విలువలను వల్లెవేశారని, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను వెనుక కూసోబెట్టుకుని రాజ్యాంగ విలువల గురించి ఆయన మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క గోరీ కట్టారని దెప్పిపొడిచారు. ఈ బ్జడెట్‌ను చూస్తే ఎన్నికల హామీలపై కాంగ్రెస్ సర్కార్‌కు చిత్తశుద్ధి లేదనే విషయం అర్థమైందని అన్నారు. గతం కంటే 20పేజీలు పెంచారు తప్ప.. హామీలకు కేటాయింపులు ఎందుకు లేవని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి.. అసెంబ్లీ సాక్షిగా అబద్ధం చెప్పారని ధ్వజమెత్తారు. సీఎం ప్రజలకే కాదని.. ఎమ్మెల్యేలకు సైతం అందుబాటులో ఉండటం లేదని హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో 3లక్షల పింఛన్లు కట్ చేసి.. 2లక్షల కొత్త పెన్షన్లు ఇస్తామంటున్నారని అన్నారు. కోటీశ్వరులు సంగతి అటుంచి.. మొదట మహిళలకు ఇస్తామన్న రూ. 2,500 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజీవ్, ఇందిరమ్మ పేర్లతో అమలవుతోన్న స్కీంలకు సైతం కేటాయింపులు ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్‌ది.. అభయ హస్తం కాదని.. రిక్త హస్తమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది మూడు ముక్కలాట తప్ప.. విజన్ లేదని దెప్పిపొడిచారు. బ్జడెట్‌లో అన్నివర్గాలకు మొండి చెయ్యి చూపారని ఆగ్రహించారు. మూడున్నర లక్షల కోట్లు అప్పులు తెచ్చి.. రేవంత్ చేసిందేమీ లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో సచివాలయం, కాళేశ్వరం, చెక్ డ్యాంలు కట్టామని ప్రస్తావించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలను వెనుక కూర్చోపెట్టుకుని భట్టి.. రాజ్యాంగ విలువల గురించి మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహించారు. కాంగ్రెస్ హయాంలో స్కాంలు తప్ప.. స్కీంలు లేవని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. మేడారం టెండర్లలో స్కాం జరిగిందని మంత్రి బిడ్డ స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. గురుకుల పిల్లలకు కడుపు నిండా అన్నం పెట్టలేని సీఎం రేవంత్‌రెడ్డి.. ఇప్పుడేమో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అంటున్నారని దెప్పిపొడిచారు. పెట్టుబడుల విషయంలో ప్రభుత్వానివి కట్టుకథలని విమర్శించారు. అక్రమ సంపాదన దాచుకోవటానికే ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. మూడుసార్లు రైతుబంధు ఎగొట్టినందుకు రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పాలన గాడి తప్పటం వలనే తలసరి ఆదాయం తగ్గిందని అన్నారు. పారిశ్రామికవేత్తలకు తుపాకులు పెట్టి మాముళ్లు వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి యాదాద్రిని మూసేస్తామంటే.. భట్టి ఏమో యాదాద్రి తెలంగాణకు గర్వకారణమని అంటున్నారని అన్నారు. సింగరేణి గురించి కాంగ్రెస్‌కు మాట్లాడే హక్కు లేదన్నారు. సింగరేణిని కుంభకోణాల గనిగా మార్చారని హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వీణవంక లో ఆగిపోయిన ఆర్&బి రోడ్డు, బ్రిడ్జ్ పనులను వెంటనే ప్రారంభించాలి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్

**వీణవంక మార్చి 20 నేషనలిస్ట్ వాయిస్**



హుజూరాబాద్ నియోజకవర్గం వీణవంక మండల కేంద్రంలోని ఆర్&బి రోడ్డు మరియు బ్రిడ్జ్ నిర్మాణ పనులను ప్రస్తుత ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఈ పనుల కోసం రూ. 30 కోట్లు మంజూరు చేసినప్పటికీ, ప్రభుత్వం మారిన తర్వాత ఈ పనులు నిలిచిపోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గత ప్రభుత్వం నిధులు కేటాయించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుందని గుర్తు చేశారు. అయితే, ప్రస్తుత ప్రభుత్వం రాజకీయ కారణాలతో లేదా నిర్లక్ష్యంతో పనులను ముందుకు తీసుకెళ్లడం లేదని, దీనివల్ల ప్రయాణికులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ప్రధాన డిమాండ్లు: గతంలో కేటాయించిన రూ. 30 కోట్ల నిధులతో పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలి. వర్షాకాలం దృష్ట్యా బ్రిడ్జ్ పనులు ఆలస్యమైతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి తక్షణమే చర్యలు చేపట్టాలి. ప్రజల సౌకర్యార్థం చేపట్టిన అభివృద్ధి పనుల్లో రాజకీయం చేయడం సరికాదు. ప్రభుత్వం స్పందించి వెంటనే పనులు మొదలుపెట్టకుంటే, ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హెచ్చరించారు.

మొదటిపేజీ తరువాయి

# ఆరు గ్యారెంటీలపై నిలదీస్తూనే ఉంటాం

**హైదరాబాద్,మార్చి 20 నేషనలిస్ట్ వాయిస్**

ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాల్సిందేనని స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గన్‌పార్క్ నుంచి అసెంబ్లీకి ర్యాలీగా బయల్దేరి వచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యమని గ్యారంటీ కార్డులు ఇచ్చి భద్రం చేసుకోమన్నారని గుర్తుచేశారు. ఇంతవరకు ఒక్క గ్యారంటీని నెరవేర్చిందని లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజల తరఫున వృద్ధులు, వితంతువుల తరఫున బడ్జెట్ ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. రూ.2500 మహాలక్ష్మి నిధులు ఎప్పుడిస్తారని నిలదీస్తామని తెలిపారు. కాంగ్రెస్ చెప్పిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు నీటిమూటలయ్యాయని విమర్శించారు. బడ్జెట్‌లో రైతులకు, బీసీలకు జరుగుతున్న అన్యాయంపై నిలదీస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. సంక్రాంతి, ఉగాది గడిచినా రైతు భరోసా పడలేదని అన్నారు. ఉద్యోగాలపై బొంకుతున్న కాంగ్రెస్‌ను అసెంబ్లీలో నిలదీస్తామని తెలిపారు. హామీలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. చట్టసభల్లో చర్చ అంటేనే ప్రభుత్వం లాగు తడుస్తోందని మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలకు అసెంబ్లీలో జవాబు ఇవ్వని పరిస్థితి ఉందని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండటం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలను బుల్డోజ్ చేస్తుందని మధుసూదనాచారి మండిపడ్డారు.

మొదటిపేజీ తరువాయి

# మరో మారు పెరిగిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ,మార్చి20నేషనలిస్ట్ వాయిస్**

మధ్య ప్రాచ్య ఉద్రిక్తతల నేపథ్యంలో గురువారం భారీగా పతనమైన బంగారం ధర శుక్రవారం స్వల్పంగా కోలుకుంది. దేశంలో మేలిమి బంగారం ధర సగటున రూ.650ల మేర పెరిగింది. 10 గ్రాముల 22 క్యారెట్ బంగారం ధర రూ.600ల మేర పెరిగింది. వెండి ధర మాత్రం తిరోగమనంలో కొనసాగుతూ మరో రూ.5 వేల మేర తగ్గింది (ఉనీట, ఘాతిలెన ఖనతిఘాఱ నీని ఓజీసఘఱ 20). గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,50,930కు పెరిగింది. నిన్నటితో పోలిస్తే ధర రూ.650ల మేర ఎగబాకింది. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ బంగారం ధర కూడా రూ.600ల మేర పెరిగి రూ.1,38,350కు చేరుకుంది. నగరంలో వెండి ధర మాత్రం దాదాపుగా నిన్నటి స్థాయిలోనే కొనసాగుతోంది. కిలో వెండి ప్రస్తుతం రూ.2,64,900గా ఉంది. ఇతర ప్రధాన నగరాల వారీగా చూస్తే చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,51,630గా ఉంది. ఢిల్లీలో రూ.1,51,080గా, ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.1,50,930గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ బంగారం ధర రూ.1,38,990గా ఢిల్లీలో రూ.1,38,500 వద్ద కొనసాగుతోంది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.1,38,350గా ఉంది. దేశంలోని పలు నగరాల్లో వెండి ధరలు తగ్గాయి. కిలో వెండి చెన్నైలో రూ.2,64,900గా ఉంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో కిలో వెండి రూ.2,55,000 వద్ద కొనసాగుతోంది. ఇకపోతే మధ్యప్రాచ్యంలో యుద్ధ ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, భారత స్టాక్ మార్కెట్లు శుక్రవారం అద్భుతమైన రికవరీని సాధించాయి. ఆరంభంలో ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ, ఇన్వెస్టర్ల కొనుగోళ్ల మద్దతుతో ఒక దశలో సెన్సెక్స్ 900 పాయింట్లు, నిఫ్టీ 23,300 పాయింట్ల మార్కును దాటి దూసుకుపోయాయి. గత కొన్ని రోజులుగా పడుతున్న మార్కెట్లలో షేర్లు తక్కువ ధరకే లభిస్తుండటంతో దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఆఎఎఐ) రిటైల్ ఇన్వెస్టర్లు భారీగా కొనుగోళ్లు చేపట్టారు. మరోవైపు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపుపై సానుకూల సంకేతాలు ఇవ్వడం ప్రపంచ మార్కెట్లకు బలాన్ని ఇచ్చింది. ఇది భారత మార్కెట్లలో కూడా ఉత్సాహాన్ని నింపింది. ఈ రోజు ట్రేడింగ్‌లో బ్యాంకింగ్, ఐటీ, ఆటోమొబైల్ రంగాలు అగ్రగామిగా నిలిచాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ వంటి బ్లూ-చిప్ షేర్లు మార్కెట్‌ను ముందుకు నడిపిస్తున్నాయి.

# ప్రతి ఇంటా రంజాన్ పండుగ సంతోషాలు వెల్లివిరియాలి

**దానధర్మాల ద్వారా పేదల కళ్లలో ఆనందం చూడటమే నిజమైన పండుగ**

**భద్రాద్రి జిల్లా ప్రజలందరికీ పవిత్ర ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 20.**





కొత్తగూడెం: రంజాన్ పండుగ సమానత్వానికి, మానవత్వానికి నిలువుటద్దమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని వారు ముస్లిం కుటుంబాలకు, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా ముస్లిం సోదరులందరూ ఎంతో సంతోషంగా ఈ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. నెలరోజుల పాటు కఠినమైన ఉపవాస దీక్షలు చేపట్టి, క్రమశిక్షణతో కూడిన జీవనాన్ని గడపడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ముఖ్యంగా జకాత్ వంటి దానధర్మాల ద్వారా పేదవారి ఆకలి తీర్చడం రంజాన్ పాశస్త్యాన్ని చాటుతుందని వారు వివరించారు. భద్రాద్రి జిల్లా మతసామరస్యానికి పెట్టింది పేరు అని, అల్లాహ్ ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖశాంతులు వెల్లివిరియాలని వారు ప్రార్థించారు. మనిషిలోని స్వార్థాన్ని వీడి, తోటివారికి సహాయపడే గుణాన్ని ఈ పండుగ పెంపొందిస్తుందని తెలిపారు. పవిత్ర ప్రార్థనలు సమాజంలో శాంతిని, ఐక్యతను నెలకొల్పాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. సంప్రదాయబద్ధంగా, ఉత్సాహంగా పండుగను జరుపుకోవాలని వారు కోరారు.

మొదటిపేజీ తరువాయి

# వాతావరణ పరిస్థితులపై రైతులను అప్రమత్తం చేయాలి

రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలు, వడగళ్ల వానలతో పంటలకు జరిగిన నష్టంపై గురువారం సీఎం చంద్రబాబు సమీక్ష జరిపారు. ఇప్పటి వరకు గాలివానలు, వర్షాలు, వడగళ్ల కారణంగా దెబ్బతిన్న పంట నష్ట వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కృష్ణా, నెల్లూరు, శ్రీసత్యసాయి, ఎన్టీఆర్, అనంతపురం, మన్యం జిల్లాల్లోని 16 మండలాల్లో 89 గ్రామాల్లో వర్షాలతో పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు అధికారులు సీఎంకు వివరించారు. 384 హెక్టార్లలో వరి, 630 హెక్టార్లలో మొక్కజొన్న, 200 హెక్టార్లలో మినుము పంటకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. మొత్తం 1,215 హెక్టార్లలో సాధారణ పంటలు దెబ్బతినగా, 2,043 మంది రైతులు నష్టపోయినట్లు చెప్పారు. అలాగే అనంతపురం, శ్రీసత్యసాయి, ఎన్టీఆర్ జిల్లాల్లోని ఉద్యాన పంటలపైనా అకాల వర్షాలు తీవ్ర ప్రభావం చూపాయని అధికారులు తెలిపారు.

# కావాలనే కాంగ్రెస్ పై బురదజల్లే రాజకీయాలు చేస్తున్న బిజెపి

### కాంగ్రెస్ పంచాయతీ కాదు కాయ్ రాజా కాయ్ పంచాయతీ

### వ్యక్తిగత గొడవలను పార్టీకి ఆపాదిస్తారా మున్సిపల్ చైర్మన్-డాక్టర్ కోడి శ్రీనివాసులు ఫైర్

**నేషనలిస్ట్ వాయిస్‌చండూరు మండలం మార్చి 20**

వ్యక్తిగత కారణాలతో జరిగిన చిన్నపాటి గొడవను రాజకీయం చేస్తూ,కాంగ్రెస్ పార్టీపై బురదజల్లుతున్న బీజేపీ నాయకులపై చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు నిప్పులు చెరిగారు. నల్గొండ జిల్లా చండూరులో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు.

**రిమాండ్ వారిలో మెజారిటీ బీఆర్ఎస్ వారే**

రిమాండ్‌కు వెళ్ళిన 16 మందిలో 12 మంది బీఆర్ఎస్ నాయకులే ఉన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు కేవలం నలుగురు మాత్రమే. కానీ బీఆర్ఎస్-బీజేపీ నేతల మధ్య ఉన్న చీకటి ఒప్పందం వల్లే, బీఆర్ఎస్ పేరు ఎత్తకుండా కేవలం కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు అని ఆయన మండిపడ్డారు.

**కోమటిరెడ్డి బ్రదర్స్‌పై విమర్శలు తగవు**

అనవసరంగా కోమటిరెడ్డి సోదరులపై,కోడి సోదరులపై నిందలు వేయడం మానుకోవాలని హెచ్చరించారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కంటి ఆపరేషన్ల శిబిరాల్లో 400 పైగా బీజేపీ కుటుంబాలు లబ్ధి పొందాయని గుర్తు చేశారు. “కళ్లుండి చూడలేని కబోదుల్లా బీజేపీ నేతలు వ్యవహరిస్తున్నారు. అవసరమైతే బీజేపీ నేతలకు కూడా కంటి ఆపరేషన్లు చేయించడానికి మేము సిద్ధం“ అని ఎద్దేవా చేశారు. మనోహర్ రెడ్డి.. బీజేపీకి పట్టిన దరిద్రం :కోడి గిరిబాబుచండూరు మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు మాట్లాడుతూ బీజేపీ నేత డాక్టర్ జి. మనోహర్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల ఫలితాలు గుర్తుంచుకో మనోహర్ రెడ్డి గత ఎన్నికల్లో ఎన్ని ఓట్లు వచ్చాయో ఆత్మవిమర్శ చేసుకోవాలని,గతంలో రాజగోపాల్ రెడ్డి బీజేపీ నుంచి పోటీ చేసినప్పుడు గెలుపు అంచుల్లో నిలిచారని గుర్తు చేశారు.

**పోలీసుల ఏకపక్ష వైఖరి**

తుమ్మలపల్లిలో ఒక ఇసుక వ్యాపారి వల్ల జరిగిన గొడవను పెద్దది చేసి, సంబంధం లేని



వారిని కూడా పోలీసులు రిమాండ్‌కు పంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులపై దాడి జరిగినా పోలీసులు కనీసం కేసు నమోదు చేయలేదని ఆరోపించారు.

**హెచ్చరిక**

బాధితులకు తక్షణమే న్యాయం జరగకపోతే, భవిష్యత్తులో ‘చండూరు బంద్‘ కు పిలుపునిస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు కటకం రమేష్, వాసు,మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న,పున్న ధర్మేందర్, పందుల సత్యం,కల్లెట్ల మారయ్య,భీమనపల్లి శేఖర్, నల్ల సత్యనారాయణ ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వడ్డెబోయిన సారధ్యంలో రంజాన్ తోఫాల పంపిణీ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 20**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రంజాన్ తోఫాల పంపిణీ కార్యక్రమం మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం యువ నాయకులు. డాక్టర్ తుమ్మల యుగంధర్ నాయకత్వం లో వడ్డెబోయిన నరసింహ రావు సారధ్యంలో 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ముస్లిం సోదర సోదరిమణులకు ఇంటి ఇంటికి వెళ్లి రంజాన్ తోఫాలను పంపిణీ చేసినాము .ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక బడుగు బలహీన వర్గాల ముస్లిం మైనారిటీ వర్గాలకు





ఎంతో ప్రాముఖ్యతను ఇస్తూ అందులో భాగంగా రంజాన్ పండగ సందర్భాన్ని పునస్కరించుకొని తోఫాలను డివిజన్ సభ్యులు ఇంటి ఇంటికి పంచడం ఎంతో సంతోషం అని అన్నారు పంపిణీ చేసిన వారిలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దాసరి పూర్ణ నాగిశెట్టి రాధ కృష్ణ బండారు శ్రీనివాస్ డివిజన్ నాయకులు గోజే వీరన్న అనిశెట్టి గిరి డివిజన్ మైనార్టీ అధ్యక్షులు. ఎస్కే కాజ మొహమ్మద్ జానీ డివిజన్ ముస్లిం సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు

# దేశం సుభిక్షంగా ఉండాలని సాయి భక్తుల యాగం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 20**

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని షిరిడి సాయిబాబా ఆశ్రమం వద్ద ప్రపంచ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధంలో భారతదేశానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రజలు సుభిక్షంగా ఉండాలని సాయిబాబా భక్తుల ఆధ్వర్యంలో యాగం నిర్వహించారు. అనంతరం సాయిబాబా ఆశ్రమానికి అన్నదాన కార్యక్రమంకు సహాయం అందించిన వారిని. శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కటకం హనుమంతరావు దాసరి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు





# క్రీడా పాఠశాల ప్రవేశాలకు ఎంపిక పోటీలు

**సుల్తానాబాద్, మార్చి-20 నేషనలిస్ట్ వాయిస్**



సుల్తానాబాద్ మండల స్థాయి క్రీడా పాఠశాలలో నాలుగవ తరగతి ప్రవేశాల కోసం ఎంపిక పోటీలు ఈ నెల ఇరవై నాలుగవ తేదీన ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య తెలిపారు.ఈ మేరకు శుక్రవారం మండలంలోని ఎం.ఆర్.సి కేంద్రంలో వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంపిక పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ప్రస్తుతం మూడవ తరగతి చదువుతూ ఉండాలని, రెండు వేల పదిహేడు సెప్టెంబర్ ఒకటి నుంచి రెండు వేల పద్దెనిమిది ఆగస్టు ముప్పై ఒకటి మధ్య జన్మించి ఉండాలని స్పష్టం చేశారు.అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని, అవసరమైన ధ్రువపత్రాలతో ఈ నెల ఇరవై నాలుగున ఉదయం ఎనిమిది గంటలకు హాజరు కావాలని సూచించారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు మార్చి ఇరవై ఎనిమిది నుంచి ఏప్రిల్ ఒకటి వరకు జరిగే పెద్దపల్లి జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు డి.సంధ్యారాణి, సి.హెచ్.శ్రీవాణి, ఆసియా, టి.ప్రణయ్, జి.వెంకటేష్, ఏ.సరోజ తదితరులు పాల్గొన్నారు.మరిన్ని వివరాల కోసం 9494721982, 991278364, 9618336976, 9959779827 ఫోన్ నంబర్లను సంప్రదించాలని అధికారులు తెలిపారు.

# శ్రీశైలం 98 జీ.ఓ అమలు చేయాలంటూ బాధితుల డిమాండ్

### తిరుపతి యాత్ర ముగింపు పెబ్బేటి నారాయణరెడ్డికి ఘన స్వాగతం

### అసెంబ్లీలో 98 జీ.ఓపై చర్చించాలంటూ డిమాండ్

### 67 గ్రామాల నిర్వాసితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

శ్రీశైలం ప్రాజెక్ట్ కారణంగా దశాబ్దాలుగా అన్యాయానికి గురవుతున్న నిర్వాసితుల పోరాటం మరోసారి ఉధృతమైంది. 40 ఏళ్లుగా కొనసాగుతున్న తమ న్యాయపోరాటానికి ముగింపు పలకాలని ఆశిస్తూ కాలూర్ గ్రామానికి చెందిన 98 జీ.ఓ నిర్వాసితుడు పెబ్బేటి నారాయణరెడ్డి (74) తిరుపతికి పాదయాత్రగా వెళ్లి విజయవంతంగా తన యాత్రను పూర్తి చేసుకుని స్వగ్రామానికి చేరుకున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే గ్రామంలోని మరియు పరిసర ప్రాంతాల శ్రీశైలం నిర్వాసితులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా స్వాగతం పలికారు. యాత్ర అనంతరం మాట్లాడిన నిర్వాసితుల సంఘం నాయకులు, పెద్దలు ఈ పాదయాత్రను చారిత్రాత్మకంగా అభివర్ణించారు. దాగోజీ రావు, నారాయణరెడ్డి మాట్లాడుతూ, శ్రీశైలం ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తమ ఊళ్లు కోల్పోయిన 67 గ్రామాల ప్రజలు ఇన్నేళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాలు మారినా, నాయకులు మారినా తమ సమస్య మాత్రం అలాగే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో దేవుని సన్నిధిలో న్యాయం కోసం పాదయాత్ర చేయడం గొప్ప విషయమని కొనియాడారు. అలాగే, ఎన్నోసార్లు ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్య మంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చినా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించకపోవడం నిర్వాసితుల్లో తీవ్ర నిరాశను కలిగించిందని పేర్కొన్నారు. జీవనోపాధి లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని గట్టిగా కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితుల సంఘం సభ్యులు దాగోజీ రావు, రంగస్వామి, ఎస్. శ్రీనివాసులు, యాపర్ల దామోదర్ నాయుడు, చెల్లపాడు నరసింహా, జహంగీర్ భాషా, గూడెం రాఘవేంద్ర శెట్టి, బాలస్వామి, శాంతయ్య, రాజు శెట్టి, హుస్సేన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.




# కొప్పునూర్ గ్రామంలో ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను అందజేసిన

### గ్రామ సర్పంచు వడ్డేమాన్ బిచ్చన్న

### గ్రామ ఉపసర్పంచ్ అగ్గన్న గారి సుదర్శన్ రెడ్డి

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో రంజాన్ పండుగ కానుకగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు ప్రతి సంవత్సరం అందజేసే రంజాన్ తోఫాను గ్రామ మసీదు దగ్గర ముస్లిం కుటుంబాలకు ముస్లిం మసీదు కమిటీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీచుపల్లి యాదవ్, రంజాన్ తోఫాలను అందజేశారు. రంజాన్ తోఫాలను అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అగ్గనగారి సుదర్శన్ రెడ్డి, ఫస్ట్ వార్డ్ మెంబర్ తగరం శ్రీనివాసులు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బాలు యాదవ్, తెలుగు మధు, తగరం కాన్సిరాం, కంది మద్దిలేటి, మేడిపల్లి ఇంద్రసేనారెడ్డి, తగరం రవి వర్మ, వడ్డేమాన్ విష్ణు, ఇటిక్యాల రామ్మోహన్, పసుల భరత్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, లింగస్వామి, వెంకటేశ్వర్లు, తగరం పెద్ద లక్ష్మయ్య, కత్తి రోబో నరసింహ, వడ్డేమాన్ కుర్మయ్య, తలారి నరసింహ, ముస్లిం సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు.



# ప్రారంభానికి సిద్ధంగా ఉన్న భవనాలను పరిశీలించిన వనపర్తి జిల్లా కలెక్టర్

**నేషనలిస్ట్ వాయిస్‌వనపర్తి జిల్లా ప్రతినిధి**

ఏదుల. రేవల్లి మండలాలలో నూతనంగా నిర్మించిన నూతన నిర్మించిన తహసిల్దార్ కార్యాలయ భవనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సేవలు అందించేందుకు అవసరమైన ఏర్పాటులు పూర్తి చేయాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు... ( నేడే శుక్రవారం) వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఏదుల. రేవల్లి మండలాలలో పర్యటించారు. మండలాలలో నూతనంగా నిర్మించి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న తహసిల్దార్ కార్యాయాలను వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పరిశీలించారు. కలెక్టర్ కార్యాల భవన నిర్మాణ నాణ్యత సౌకర్యాలను సమీక్షించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ ఏదుల. రేవల్లి మండలాలలో తుసిల్దార్ కార్యాలయాలను నూతనంగా నిర్మించిన భవనాలకు షిఫ్ట్ చేసి అక్కడి నుంచే ప్రజలకు సేవలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నూతన భవనంలో ఫర్నిచర్ ఏర్పాట్ల పనులను త్వరతిగతిన పూర్తి చేయాలని తహసిల్దార్లకు ఆదేశించారు. చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. ఏదుల తాసిల్దార్ మల్లికార్జున్. రేవల్లి తాసిల్దార్ సరస్వతి. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి ఏపీఆర్వో సుభాష్. తదితరులు ఉన్నారు....





# కొప్పునూరు గ్రామం లో కబాడీ పోటీలు ప్రారంభించిన బీఆర్ఎస్ నాయకులు

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో ఉగాది పండుగ కనుమ పండుగ సందర్భంగా యువత కోసం భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ కబడ్డీ పోటీలో ఫైనల్లో గెలుపొందిన భరత సింహ కబాడీ టీమ్ కు 2000 రూపాయలను టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మొదటి బహుమతిగా నగదు వులుపాల మహేశ్వర్ రెడ్డి మరియు కొప్పునూరు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేగ శేఖర్ యాదవ్ దాతలుగా ఇచ్చారు. ద్వితీయ బహుమతిగా రవితేజ కబడ్డీ టీంకు రూ 1000 రూపాయలను నగదుగా తగరం ఉగ్ర నరసింహ ఇచ్చారు. యువత యొక్క మానసిక ఉల్లాసం కోసం, శారీరక దారుడ్యాం కోసం, గ్రామీణ స్థాయి నుండి నైపుణ్యం గల కబడి క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడానికి భారత రాష్ట్ర సమితి ఎల్లప్పుడు కృషి చేస్తుందని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడారు. చిన్నంబావి మండల కేంద్రంలో కూడా తాలూకా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ను పెట్టి భారత రాష్ట్ర సమితి పార్టీ విజయవంతం చేసిందని యువత కోసం భవిష్యత్తులో మరిన్ని క్రీడలను పెట్టి మంచి ప్రతిభ గల క్రీడాకారులను వెలుగులోకి తీసుకొచ్చి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, నేషనల్ స్థాయి, వరకు తీసుకెళ్లడమే భారత రాష్ట్ర సమితి పార్టీ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు ఆరవ వార్డు మెంబర్ బడికెల సత్యనారాయణ, 12వ వార్డు మెంబర్ బిజినముల జగదీష్, దేగ శేఖర్ యాదవ్, ఉల్పాల మహేశ్వర్ రెడ్డి, కత్తి నారాయణ, తగరం వకీల్ బాలకిష్టయ్య, తగరం నాగరాజు, హిట్లర్ నరసింహ, తగరం మద్దిలేటి, కత్తి రాజు, తగరం గోపాల్, దేవరపోగు శివ, కేసిరెడ్డి దినేష్ రెడ్డి, కంది సుమంత్, బండారి శివ, బూర్గ బాలు, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు. గెలిచిన రన్నర్ ఆఫ్ టీంకు విన్నర్ టీంకు శుభాకాంక్షలు తెలిపారు.



# సంపాదకీయం

## అభిశంసనతో సాధించేదేమిటి ?


సర్ ప్రక్రియలతో అనేక రాష్ట్రాల్లో లక్షల ఓట్లు తొలగించారు. అయితే తొలగించిన ఓట్లకు సంబంధించి ఎక్కడా పెద్దగా ఫిర్యాదులు అందలేదు. దీంతో ఇప్పుడు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఆయా పార్టీలు తిరిగి అధికారం పొందుతాయా అన్న సందేహంలో ఉన్నాయి. ప్రధానంగా బెంగాల్లో మమతా బెనర్జీకి అధికార భయం పట్టుకుంది. సర్‌తో బెంగాల్లో 60 లక్షలకు పైగా ఓట్లు తొలగించారని తెలుస్తోంది. సర్ ప్రక్రియ ముగిసిన తరవాత వివిధ రాష్ట్రాలకు ఎన్నికల నగారా మోగింది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దఫాల్లోనూ, మిగిలిన చోట్ల ఏప్రిల్ 9న ఒకే దఫాతో ఎన్నికలు ముగుస్తాయి. ఐదు అసెంబ్లీల పరిధిలో 824 స్థానాలకు జరగనున్న ఈ ఎన్నికల్లో ఎస్‌ఐఆర్ పక్రియతో సుమారు కోటీ 40 లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. అయితే ఏ రాష్ట్రంలోనూ ప ఎద్దగా వ్యతిరేకత రాలేదు. వ్యతిరేకత కేవలం మమతా బెనర్జీ, స్టాలిన్ లాంటి వారి నుంచి వచ్చాయి. తాము ఓట్లు కోల్పోయామని పదుల సంఖ్యలో కూడా ఎవ్వరూ ముందుకు రాకపోవడం గమనించాలి. అయితే ఓటు నమోదులో ఇప్పటికీ శాస్త్రీయ పద్దతిని అవలంబించడం లేదు. పక్కాగా ఓటరు కార్డు దక్కడం లేదు. ఓటు నమోదు మొదలు, ఓటు తొలగింపు వరకు అంతా గందరగోళంగా సాగుతోంది. ఈ క్రమంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై పార్లమెంటులో అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టారు. ఎన్నికల కమిషన్ ఓ రాజ్యాంగ ప్రతిపత్తి గలిగిన సంస్థ. దాని పని అది చేసుకుంటూ పోతున్నది. ఎవరు అధికారంలో ఉన్నా, ఎన్నికల కమిషన్ పనిచేస్తూనే ఉంది. కానీ విపక్ష కాంగ్రెస్, తదితర పార్టీలకు ఇది మింగుడు పడడం లేదు. అందుకు జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసన నోటీసులు ఇచ్చారు. ఇది కేవలం రాజ్యాంగ సంస్థ నిజాయితీని నిలదీయడం తప్ప మరోటి కాదు. ఇప్పటికే స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసం ప్రవేశ పెట్టిన కాంగ్రెస్ తదితర పక్షాలు తలబొప్పి కట్టించుకున్నాయి. ఇకపోతే రానున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో 17.4 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంది. ప్రత్యేక సమగ్ర ఓటర్ల పరిశీలన సర్ పేరుతో తొలగించండతో తట్టుకోలేక పోతున్న ఓట్లను ప్రతిపక్షాలు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను నిలదీసే లక్ష్యంతో అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టారని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. బెంగాల్, అసోం లాంటి రాష్ట్రాల్లో పక్కనే ఉన్న బంగ్లా జాతీయు ఓట్లను తొలగించే ప్రక్రియ జరగింది. అక్రమంగా ఇక్కడ తిష్టవేసి ఓటర్లుగా మారారు. వారే రాష్ట్రాల్లో ఎవరు అధికారంలో ఉండాలో నిర్ణయించే దశకు చేరుకున్నారు. మరో వైపు ఒక్క చట్టబద్ధమైన ఓటరు కూడా తన ఓటు హక్కు కోల్పోకుండా చూశామని సిఇసి జ్ఞానేష్ కుమార్ స్పష్టం చేశారు. ఒక్క అనర్హుడు కూడా ఓటు వేసే అవకాశం లేకుండా చూడటమే తన లక్ష్యమని చెప్పారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తులతో సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన అప్పిలేట్ ట్రిబ్యునళ్లు రోజుకు లక్ష వరకూ ఫిర్యాదులను పరిష్కరిస్తున్నాయి. నోటిఫికేషన్ రాగానే బెంగాల్ సిఎస్, డిజిపి, హోం శాఖ కార్యదర్శి, కొల్‌కతా సిపిలను ఇసి బదిలీ చేయడం ద్వారా మమతకు వత్తాసుగా ఉన్న వారిని తొలగించింది. పశ్చిమ బెంగాల్‌లో పగ్గాలు చేజిక్కించుకోవాలని, కేరళం, తమిళనాడులోనూ అధికారం నిలబెట్టుకునేందుకు ఆయా పార్టీలు చేస్తున్న ప్రయత్నాలకు నిజంగానే సర్ విఘాతం కలిగించి ఉంటుంది. ఓ వైపు మత విద్వేషాలు, హింసను రెచ్చగొట్టడం ద్వారా కుల, మత విభజనను తీసుకురావడం ద్వారా మరోమారు అధికారంలో కొనసాగాలని మమతా బెనర్జీ, స్టాలిన్ లాంటి వారు ఎత్తులు వేస్తున్నారు. అందుకే మమతా బెనర్జీ ఏకంగా 50శాతం సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టిక్కెట్లు నిరాకరించింది. తమిళనాడులో డిఎంకె నేతృత్వంలోని ప్రభుత్వం రెండోసారి అధికారాన్ని నిలబెట్టు కునేందుకు ప్రజాతీర్పును కోరుతోంది. పదేళ్ల పాలనలో అభివృద్ధి చెందిన దేశాల జీవన ప్రమాణాలతో పోటీ పడేలా కేరళంను తీర్చిదిద్ది, తీవ్ర పేదరికాన్ని తరిమేసి, ఎన్నో ఉద్యోగావకాశాలు కల్పించినట్లు పినరయి విజయన్ నేతృత్వంలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ చెప్పుకుంటోంది. ప్రజానుకూల పాలనకు, ప్రజలపై ఉన్న నమ్మకానికి ప్రతీకగా మరోమారు విజయం సాధిస్తామని చెబుతోంది. అయిదు రాష్ట్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్య యుతంగా జరగాలని కోరుకుంటున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. అయితే జ్ఞానేశ్ కుమార్‌ను అభిశంసిండం అంత సులువు కాదు. అధికార ఎన్‌డిఎ పూర్తి మద్దతుతో ఉండండతో ఈ ప్రయత్నం ఎరవేరక పోవచ్చు. అలాగే సర్ ప్రక్రియను అడ్డుకోవడం ద్వారా బీహార్‌లో కాంగ్రెస్ తలబొప్పి కట్టించుకుంది. మమతా బెనర్జీ కూడా సుప్రీంతో చివాట్లు తింది. ఇవన్నీ మరచి వీరు చేస్వే ప్రయత్నాలతో రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసే పని తప్ప మరోటి కాదని గుర్తించాలి. అలాగే అధికారంలో ఉంటూ మమతా బెనర్జీ లాంటి వారు రాజ్యాంగ విరుద్ధ చర్యలకు పాల్పడడం క్షమించరాని నేరంగా పరిగణించాలి.

# గ్రామాల్లో బెల్ట్ షాపుల దందా....!

**జోరుగా మద్యం విక్రయాలు పల్లెల్లో ఏరులై పారుతున్న మద్యం**
**టార్గెట్ల పేరుతో గల్లీలోనూ బెల్ట్ షాపులు**
**మూడు గ్లాసులు ఆరు సీసాలు.. విచ్చలవిడిగా అమ్మకాలు**
**చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు**
**ఊరూరా వెలుస్తున్న బెల్ట్ దుకాణాలు...!**
**గ్రామానికి నాలుగైదుకు పైగానే...!**
**ఎక్సైజ్ అధికారుల కళ్ళకు మాస్కులు**
**బెల్ట్ దుకాణాలపై చర్యలు తీసుకోవాలి అంటున్న ప్రజలు**
**మద్యం పచ్చని సంసారాల్లో చిచు**

చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్

చిన్నంబావి మండలంలో ఊరూ వాడా బెల్టు జోరు సాగుతోంది. మద్యం ఏరులైపారుతోంది. గుడికి బడికి తేడా లేకుండానే బెల్టుషాపుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం సాగుతోంది. ఇక వైన్ షాపులు బార్లను తలపిస్తున్నాయి. గత ప్రభుత్వంలో నాసిరకం మద్యం విక్రయించడంతో పాటు అధిక రేట్లకు అమ్మకాలు జరిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో బెల్టుషాపు లేకుండా చేస్తామమని హామీ ఇచ్చారు. అయితే మద్యం షాపుల యాజమానులకు టార్గెట్లు పేరుతో గల్లీకో బెల్టుషాపులను నిర్వహిస్తూ పగలు, రాత్రి తేడా లేకుండా ఒక్కొక్క మద్యం బాటిల్పై అదనంగా రూ.30 నుంచి 40 వసూలు చేస్తూ మందు బాబుల జేబులు గుల్ల చేస్తున్నారు. దీనితో బెల్టుషాపుల దందా మూడు బాటిల్లు, ఆరు కాసులుగా తయారైంది. బెల్టుషాపులను అడ్డుకోవాలసిన ఎక్సైజ్ అధికారులుపట్టినట్లు వ్యవహరిస్తున్నారు. వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మూడు పూలు ఆరు కాయలుగా మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతుంది. ఊరు రా బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. సామాన్యలు పొద్దంతా పని చేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వేచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. చిన్నంబావి మండల పరిధిలోని గ్రామాల్లలో, గ్రామ కమిటీలు, రైతు కమిటీల, పేరుతో లక్షల్లో వేలం వేస్తూ బెల్ట్ షాపులు నిర్వహణ కొనసాగిస్తున్నారు. వివిధ గ్రామాలలో బెల్ట్ షాపుల దందా మూడు బాటిల్లు ఆరు కాయలుగా తయారైంది. ఈ దందా అధికారుల కనుసైగల్లోనే దర్జాగా సాగుతుందని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. అధికారులకారుల కనుసైగల్లోనే ఈ తంతు కొనసాగుతున్న ఎక్సైజ్ అధికారులు పోలీసులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు చిన్నంబావి మండలంలో గ్రామానికి నాలుగు ఐదు బెల్ట్ దుకాణాలు కొనసాగుతున్నాయి. అధికారులు మాముళ్ల మత్తులో జోగుతున్నారని తెలుస్తోంది. ప్రతి నెల మడుపులు అందడం తో వారు బెల్టు దుకాణాలపై దృష్టి సారించలేరని వృద్ధిమౌతుంది. గ్రామాల్లో బెల్టు షాపు లు అందుబాబుల్లో ఉండడంతో పొద్దంతా కష్టపడి పనిచేసి సంపాదించిన కూలి డబ్బులతో మద్యం తాగుతూ సంసారాలను పాడు చేసుకుంటున్నారు. సంపాద మధ్యనికి చేస్తున్నడంతో వారి కుటుంబాలు వస్తుయించాల్సిన పరిస్థితులు కొంటున్నాయి మధ్యానికి బాసినలైన కొందరు ఏ పని చేయకుండా ఉదయానే బెల్టు షాపులకు చేరుకొని ఉద్దెర పెట్టి అప్పుల పాలు అవుతున్నారు.




### పేరుకే కిరాణం. అమ్మేది మద్యమే.

అనేక మంది పేరుకు కిరాణ దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో బస్టాండ్ లలోనే బెల్టు షాపులు నిర్వహిస్తుండటం రాత్రి అయితే పండగ వాతావరణంలా కనపడుతూ చుట్టు పక్కల ఉన్న కాలనీవాసులకు కూడా ఇబ్బందులు తలేత్తుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇ గ్రామల్లో పెద్ద పెద్ద ఫ్రిడ్జు పెట్టుకొని మరి విక్రయిస్తున్నారు. మద్యం మత్తులో అక్కడ ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు చాలా ఇబ్బందికి గురి చేస్తున్నారు అని వివిధ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బెల్టు షాపులను అరికట్టాల్సిన ఎక్సైజ్, పోలీసు శాఖ అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో జోగుతున్నారని విమర్శలు నెల్లువెత్తుతున్నాయి. గ్రామాల్లో ఎన్ని బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు అనే పూర్తి సమాచారం ఎక్సైజ్ వద్ద ఉన్న ఇప్పటి వరకు ఏ షాపు పై చర్యలు తీసుకోకపోవడం తో ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందింది. వెలుస్తున్న బెల్టు షాపులను నియంత్రించాల్సిందిగా పలువురు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమస్యలు పరిష్కరించాలి

### - డిఎంఎచ్ఓ కీ వినతి పత్రం అందజేసిన సర్పంచ్

బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 20.

బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతి పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలు సమస్యల గురించి శుక్రవారం జిల్లా వైద్య అధికారి రవి రాథోడ్ ని కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ కలిసి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా గంధంపల్లి ఆసుపత్రిలోని సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు.ముఖ్యంగా మినరల్ వాటర్ ప్లాంట్ నిరుపయోగం గా ఉందని ప్లాంట్ ఉపయోగంలోకి తీసుకురావాలని,ఈ ప్రాంత ప్రజలతో పాటు ఒరిస్సా కార్మికులు కూడా అధికంగా ఉండటం వలన ఆసుపత్రిలో మందుల కొరత ఉందని, అధికమొత్తంలో ఆసుపత్రికి మందులు పంపిణీ చేయాలన్నారు.ఆసుపత్రిలో వైద్య సిబ్బందిని పెంచాలని,మీటింగ్ హాల్ కూడా నిర్మించాలని డిఎంఎచ్ఓ దృష్టికి తీసుకెళ్లినట్లు సర్పంచ్ ప్రవీణ్ నాయక్ తెలిపారు.సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన డిఎంఎచ్ఓ త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.



## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన సర్పంచ్

బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 20.

బయ్యారం మండలం నారాయణపురం గ్రామ పంచాయతీలో శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించారు.సర్పంచ్ సొలం బాలకృష్ణ పర్యవేక్షణలో పారిశుద్య పనులు చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ వీధుల్లో పేరుకుపోయిన చెత్త చెదారం తొలగిస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు నివాస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. గ్రామ పంచాయతీలొ పారిశుధ్య నిర్వహణ,పరిసరాల పరిశు భ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు బాలకృష్ణ తెలిపారు.నారాయణపురం గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామ ప్రజల,యువత సహకారంతో కృషి చేస్తున్నట్లు సర్పంచ్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జవ్వాజి వంశీ,కుర్రి హరీష్,జవ్వాజి రవి,చెన్నబోయిన ఉపేందర్,బొబ్బల విజయ్,కురసం భద్రయ్య,జవ్వాజి గణేష్,పుల్లారావు గ్రామ యూత్ సభ్యులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ

బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 20.



నేడు రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. దీక్షలు,ఉపవాసాలు, దైవారాధన,దానధర్మాలు,చెడును త్యజించడం,సాటి మానవులకు సేవ వంటి సత్కార్యాల ద్వారా అల్లాహ్ స్మరణలో తరించే ఈ రంజాన్ పండగ సామరస్యానికి,సహృద్భావానికి, సర్వమానవ సమానత్వానికి, కరుణకు,దాతృత్వానికి ప్రతీక అని ఆమె అన్నారు.అల్లాహ్ దీవెనలతో నియోజకవర్గ ప్రజలకు,ప్రపంచ మానవాళికి సకల శుభాలు కలగాలని హరిప్రియ నాయక్ ఆకాంక్షించారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని ఆమె పేర్కొన్నారు.మనిషిలోని చెడు భావనల్ని,అధర్మాన్ని,ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని అన్నారు.

## పూసాలలో ఉగాది పంచాంగ శ్రవణం వేడుకలు

సుల్తానాబాద్ మార్చి-20నేషనలిస్ట్ వాయిస్

సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ పరిధి పూసాల లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో పరాభవ నామ సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకొని గురువారం పూసాల హనుమాన్ నగర్ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో ఉగాది పంచాంగ శ్రవణం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పంచాంగ శ్రవణం కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్ లు పాల్గొని, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ప్రకృతి ఎలాగైతే కొత్త చిగురు తొడుగుతుందో, ఈ నూతన సంవత్సరం కూడా ప్రజలందరి జీవితాల్లో సరికొత్త ఆశలను, ఆశయాలను చిగురింపజేయాలని ఆకాంక్షించారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి మనకు జీవితంలోని సుఖ దుఃఖాలను, లాభనష్టాలను సమానంగా స్వీకరించాలనే గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు.ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి, పచ్చని పంటలతో అన్నదాతల ఇళ్లు కళకళలాడాలని సామాజిక ఐక్యతను కాపాడుకుంటూ ముందుకు సాగడమే మన ప్రధాన లక్ష్యం కావాలన్నారు. ప్రజలందరి ఇళ్లలో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు నిండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పదమూడవ వార్డు కౌన్సిలర్ సిద్ధ తిరుపతి, పద్నాలుగవ వార్డు కౌన్సిలర్, వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, పదిహేనవ వార్డు కౌన్సిలర్ గాదాసు మంజుల రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, సాయిరి మహేందర్, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పురం హరికిషన్ రావు, శంభు లింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ వేగోళం శంకర్ గౌడ్, చొప్పరి సుమన్, మత్స్యశాఖ పారిశ్రామిక సహకార సంఘం వైస్ ప్రెసిడెంట్ చొప్పరి శ్రీనివాస్, డైరెక్టర్ ఉస్తేం లక్ష్మీనారాయణ, పురం రవీందర్ రావు, పురం ప్రకాష్ రావు,గుర్రం కనుక భూషణం, చొప్పరి లక్ష్మీరాజశీ, ఆగండ్ల శంకర్, కొలిపాక రమేష్, పూసాల సంతోష్, పూసాల అంజయ్య, శంభు లింగేశ్వర స్వామి దేవాలయం డైరెక్టర్ పిట్టల రమేష్, వేగోళం మధుకర్, వేగోళం సుమన్,చొప్పరి రాజు, వేగోళం కరుణాకర్, ఉస్తేం రవి, వడాల శేఖర్,పెగడ రాజమౌళి, జూలూరి నాగరాజు, మొగిలి, అనిల్ రాములు, గ్రామ ప్రజలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# బడ్జెట్లో బీసీలకు అన్యాయం.. బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిదొగ్గలి శ్రీధర్

కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో బీసీలకు అన్యాయం చేసిందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు.. మూడు లక్షల 24 వేల కోట్ల బడ్జెట్ ను కేటాయించిన దానిలో బీసీలకు కేవలం 12 వేల కోట్లు మాత్రమే బడ్జెట్ కేటాయించిందని జనాభా దామాషా ప్రకారం 50% పైగా ఉన్న బీసీలకు రెండు శాతం నిధులు కూడా కేటాయించలేదు.ఫీజుల బకాయిలు గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న బీసీ విద్యార్థులకు నిధులు కేటాయించక పోవడం , అలాగే బీసీ సంక్షేమ వసతిగృహాలకు ఆహార బిల్లులు గత పది నెలల నుండి ఇవ్వడం లేదు అలాగే ప్రైవేట్ భవనాలలో నిర్వహిస్తున్న వసతి గృహాల అద్దెలు గత మూడు సంవత్సరాల నుండి చెల్లించడం లేదు భవన యజమానులు అద్దె చెల్లించకుంటే బిల్డింగులను ఖాళీ చేయమంటున్నారు ఇలా బీసీ సంక్షేమానికి ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం శోచనీయకరం.. బీసీ కార్పొరేషన్ పునరుద్ధరణ కార్యక్రమాన్ని ఈ బడ్జెట్ లో ప్రకటించక పోవడం బీసీలను మోసగించడమేనని వారు తెలిపారు..

# బిసిల సంక్షేమానికి నిధుల కెటయింపులో వివక్ష

మహాలక్ష్మిలకు మరోసారి బడ్జెట్ లో మోసం.

కళ్యాణలక్ష్మి పథకంలో మహిళలకు ఇస్తామని చెప్పిన తులం బంగారం భారమైంది ఈ ప్రభుత్వానికి.

పేదల విద్యా, వైద్యాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం.

ఉద్యోగాల పేరుతో యువకులను, పింఛాన్స్ ఇవ్వకుండా ముసలివాళ్లకు తీరని అన్యాయం చేసింది ఈ బడ్జెట్.

- గుంజపడుగు హరిప్రసాద్ తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు.

కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్


తెలంగాణ రాష్ట్ర అర్థిక మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈరోడ్ అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్ తెలంగాణ ప్రజలను ముఖ్యంగా మహిళలకు పూర్తిగా నిరాశపరిచింది. ఆరు గ్యారంటీలో అతిముఖ్యమైనది మహిళలకు ప్రతి నెల ఇరవై ఐదు వందల రూపాయలు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం మోసం చేసింది ఈ బడ్జెట్లో ఆరు గ్యారంటీల ఉసేలేదు. మూడు లక్షల, ఇరవై నాలుగు కోట్ల రెండు వందల ముపై నాలుగు కోట్ల రూపాయలతో బడ్జెట్ పెట్టిన ఇది పూర్తిగా అంకెల గారడీ మాత్రమే అని తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు ప్రకటించిన బీసీ డిక్లరేషన్లో బీసీల సంక్షేమానికి ప్రతి సంవత్సరం ఇరవై వేల కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పి ఇప్పుడు కేవలం పన్నెండు వేల కోట్లు మాత్రమే బడ్జెట్ లో పెట్టి బిసిలను నయవంచనకు గురి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. అదేవిధంగా ఈ బడ్జెట్లో అవ్వ తాతాలను నాలుగు వేల రూపాయల పింఛాన్స్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఇవ్వకుండా ముసలోళ్ళను కూడ ముంచింది ఈ ప్రభుత్వం. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమానికి నిధులు మంజూరులో వివక్ష చూపారు.పేదల ఆరోగ్యాన్ని గాలికి వదిలివేశారు. ఈబడ్జెట్లో విద్యాకు వైద్యానికి సరైన నిధులు కేటాయింపు చెయ్యలేదు.రాజీవ్ యువవికాసం పేరుతో యువకుల, నిరుద్యోగుల గొంతుకోసింది ఈప్రభుత్వం. వారికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి బడ్జెట్లో మాత్రం పంగనామం పెట్టారు. జాబ్ క్యాలెండర్ కనీస ప్రస్తావన లేదు. యువతను ఉద్యోగాల విషయంలో పూర్తిగా మోసం చేసింది ప్రభుత్వం. అదే విధంగా జర్నలిస్టులను కూడ మోసం చేసినారు. జర్నలిస్టల సంక్షేమానికి సంబంధించిన కనీస ప్రస్తావన లేదని అందుకే తెలంగాణ లో ఉన్న అన్ని వర్గాల ప్రజలను మోసం చేసే బడ్జెట్ ను ఈరోజు అసెంబ్లీలో ప్రవేశ పెట్టారని జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# రుద్రారం శ్రీ గణేష్ దేవస్థానంలో హుండీ లెక్కింపు 27.93 లక్షల ఆదాయం

ఈవో లావణ్య, దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ రంగారావు ఆధ్వర్యంలో

పటాన్చెరు / నేషనలిస్ట్ వాయిస్:

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రసిద్ధ రుద్రారం గణేష్ గడ్డ శ్రీ గణేష్ దేవస్థానంలో శుక్రవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు ఆధ్వర్యంలో, ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) లావణ్య, చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి సమక్షంలో లెక్కింపు జరిగింది.గత 86 రోజుల కాలానికి సంబంధించిన హుండీ లెక్కింపును భక్తుల సహకారంతో చేపట్టగా మొత్తం ₹27,93,564 ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఇందులో జనరల్ హుండీ ద్వారా ₹26,44,922, అన్నదాన హుండీ ద్వారా ₹1,48,642 సమకూరినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఈవో లావణ్య మాట్లాడుతూ, భక్తులు సమర్పించిన ఈ నిధులను ఆలయ అభివృద్ధి పనులు, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు వినియోగిస్తామని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే ఈసారి భక్తుల రద్దీ గణనీయంగా పెరిగిందని, ఎక్కువ మంది భక్తులు ఆలయాన్ని దర్శించి తమ మొక్కులు చెల్లించుకోవడం వల్లే ఆదాయం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు జె. సంతోష్, కమిటీ సభ్యులు చంద్రశేఖర్, జగదీష్, సతీష్, అయ్యప్ప, ఈశ్వర్, శివ కేశవ సేవా సమితి సభ్యులు, అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ సర్కార్ 6 గ్యారెంటీలు పెద్ద బోగస్... మోసం...!?

- 100 రోజుల్లో అమలు చేస్తామన్నారు..? 1000 రోజులు కావస్తున్న ఏ ఒక్క గ్యారెంటీ సక్రమంగా అమలు కాలే..!?

- బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి...

కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిందని, ముఖ్యంగా ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజానీకాన్ని నమ్మించి మోసం చేసిందని , రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000రోజులు కావస్తున్న ఏ ఒక్క గ్యారెంటీని సక్రమంగా అమలు చేయలేకపోయిందని , కాంగ్రెస్ సర్కార్ 6 గ్యారెంటీలు పెద్ద బోగస్ అని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా విమర్శించారు. 6 గ్యారంటీలు కాంగ్రెస్ హామీల వైఫల్యాన్ని ఎండగడుతూ బిజెపి రాష్ట్ర శాఖ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి, అడిషనల్ కలెక్టర్కు కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ 100 రోజుల్లో ఆరూ గ్యారంటీలు అమలు చేసి చూపిస్తామని మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. నేడు ఆ పార్టీ అధికారంలోకి వచ్చి 1000 రోజులు గడిచినా కూడా ఇచ్చిన వాగ్దానం హామీ వాగ్దానాన్ని నిలుపుకోలేని దౌర్భాగ్య పరిస్థితిల్లో ఉన్నందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిగ్గుపడాలన్నారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఒక ఫ్రీ బస్సు ను కల్పించి మహిళలకు ప్రతి నెల రూ. 2500 , రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ను ఎగ్గొట్టిందన్నారు' రైతు భరోసా"కు భరోసా లేకుండా పోయిందన్నారు. రైతు భరోసా అందించడానికి అనేక కొర్రీలు పెడుతూ రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు.రైతు కూలీల రైతు భరోసా కు మంగళం పాడిందన్నారు. ప్రధానంగా ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలోరూ.15 వేల రైతు భరోసా అందిస్తామని ప్రకటించి రూ.12 వేలకు కుదింపు చేసి రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు.యువ వికాస పథకాన్ని గాలికి వదిలేసిందన్నారు.5 లక్షల విద్యా భరోసా కార్డు ఇంటర్నేషనల్ స్కూల్స్ ల ఏర్పాటు పత్తా లేకుండా పోయిందన్నారు.చేయూత " పథకానికి కాంగ్రెస్ సర్కార్ చేయించిందని, పెన్షన్లను పెంచుతామని పెన్షన్ దారులను తీవ్రంగా మోసం చేసిందన్నారు.రూ. 4000 పెన్షన్ ఇవ్వడానికి హస్తం పార్టీకి చేతులు రావడం లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇడ్ల స్థలం ఉన్నవారికి 5 లక్షల ఆర్థిక సాయం, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అటకెక్కిచ్చిందన్నారు. గృహజ్యోతి పథకం కింద అర్హులైన వారికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే స్కీంను తూతూ మంత్రంగా అమలు చేసి



చేతులు దులుపుకుందని ఆయన మండిపడ్డారు. ఆరూగ్యారంటీలను అమలు చేయలేని కాంగ్రెస్ సర్కార్ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని తెలిపారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు 6 గ్యారంటీలను అమలు చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. 6 గ్యారంటీల పై కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే , బిజెపి చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. ఆరూ గ్యారెంటీల కోసం బిజెపి ప్రజానీకానికి అండగా ఉంటుందని, కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచైనా సరే 6గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేసేదాకా విడిచి పెట్టే ప్రసక్తి లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధులు సంగప్ప , వై. సునీల్ రావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగుగ్గిలపు రమేష్,ఈ. నాగేశ్వర్ రెడ్డి , వసాల రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం,కల్లెం వాసుదేవరెడ్డి,రంగు భాస్కరాచారి, చొప్పరి జయశ్రీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు,సోమిడి వేణు ఎస్సీమోర్చాజిల్లాఅధ్యక్షుడు,బండా రమణ రెడ్డి - జిల్లా ఎలక్షన్ సెల్ కన్వీనర్, కార్పొరేటర్లు వొంటెల సత్యనారాయణ రెడ్డి ,భూపతి రవీందర్ ,మ్యాకాల వెంకటేష్ ,మాసం గణేష్ ,ఏన్నం ప్రకాశ్ , కరీంనగర్ జోన్ , మండల బాధ్యులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వారి దేవాలయంలో ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్


తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచిన, ఎన్టీఆర్ జిల్లాలోని, నెమలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవాలయంలో గురువారం నాడు ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా జరిగినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి నేల సంధ్య తెలిపారు. ఉగాది పండుగ సందర్భంగా స్వామివారికి ప్రాత: కాలార్చనలు, అభిషేకము తదితర విశేష పూజా కార్యక్రమాలు ఆలయ ఉప ప్రధాన అర్చకులు టి గోపా లా చార్యులు వారి ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. అనంతరం ఉగాది పర్వదినం సందర్భంగా గంపలగూడెం గ్రామ శ్రీ సీతారామ స్వామి వారి ఆలయ అర్చకులు డి శ్రీధరాచార్యుల వారిని సన్మానించి రూ"లు10,116 సంభావన ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బెల్లం మధుసూదన్ రావు, వనమా చిన్న అనంతరామయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి కేటాయింపులు నామమాత్రమే

టి ఆర్ టి ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్

రాజన్న సిరిసిల్ల నేషనలిస్ట్ వాయిస్



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్‌లో విద్యా రంగానికి చేసిన కేటాయింపులు నామమాత్రంగా ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టి ఆర్ టి ఎఫ్) అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ పేర్కొన్నారు. ప్రభుత్వం మొత్తం బడ్జెట్ వ్యయాన్ని ₹3,24,234 కోట్లుగా చూపినప్పటికీ, విద్యారంగానికి కేటాయించిన ₹26,674 కోట్లు మొత్తం బడ్జెట్‌లో కేవలం 8.23% మాత్రమేనని వారు స్పష్టం చేశారు. గత ఏడాదితో పోలిస్తే ఈ వాటా కేవలం 0.65% మేర మాత్రమే పెరిగిందని, ఇది విద్యా వ్యవస్థ పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా, ఆకునూరి మురళి నేతృత్వంలోని విద్యా కమిషన్ నివేదికను ప్రస్తావిస్తూ, బడ్జెట్‌లో కనీసం ఐదు శాతం కూడా పాఠశాలల అభివృద్ధికి నిధులు దొరకటం లేదని కమిషన్ ఎత్తి చూపిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన 15% నిధులను విద్యాశాఖకు కేటాయించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఈ అరకొర నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్వహణ అసాధ్యమని వారు పేర్కొన్నారు. అదే విధంగా పెండింగులో ఉన్నూా=జ, ూూా మరియు ఖ+దీఎ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ ప్రస్తావనే బడ్జెట్‌లో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విద్యారంగానికి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు 15 శాతానికి పెంచాలని ు=ఖీ డిమాండ్ చేసింది.

# విశిష్ట సేవా పతకానికి ఎంపికైన హెచ్ సి రాజశేఖర్

గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్



గంపలగూడెం మండలం పోలీస్ స్టేషన్లో మూడు సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ అర్లగడ్డ రాజశేఖర్ 19 సంవత్సరాల నుండి అంకితభావంతో పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ ఉన్న ఆయన విశిష్ట సేవా పతకానికి ఎంపికయ్యారు. వివాద రహితుడు, స్నేహశీలి, సౌమ్యుడు అయిన రాజశేఖర్ ప్రజలకు మంచి సేవలందిస్తూ ఉన్నందుకు గుర్తింపుగా ప్రభుత్వం, పోలీస్ శాఖ నుండి ఆయన విశిష్ట సేవా ప తకానికి ఎంపికైనందుకు పలువురు అభినందిస్తున్నారు

# హిందూ దేవాలయాల పై వచ్చే ఆదాయాన్ని బడ్జెట్ రూపంలో మైనారిటీ శాఖకు కేటాయించడం సిగ్గుచేటు

రేవంత్ సర్కార్ కు మైనారిటీ శాఖ పట్ల ఉన్న ప్రేమ దేవాదాయ శాఖ పై లేకపోవడం బాధాకరం, దారుణం.

బడ్జెట్ లో దేవాదాయ శాఖకు నిధులు కేటాయించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి బట్టబయలు.

జనసేన పార్టీ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు.

కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి మైనారిటీల పట్ల ఉన్న ప్రేమ మెజారిటీ ప్రజలు ఆరాధ్య దైవంగా భావించి పూజించే దేవి, దేవతలు కొలువై ఉన్న హిందూ దేవాలయాలకు నిధులు కేటాయించే దేవాదాయ శాఖకు ఈ సారి బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటుగా భావిస్తూ, హిందూ దేవాలయాల నుండి వచ్చే ఆదాయాన్ని బడ్జెట్ రూపేణా మైనారిటీ శాఖకు నిధులు మళ్లించడం కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరి తేటతెల్లమైందని, ఈ నిధుల కేటాయింపులో దేవాదాయ శాఖను పూర్తిగా విస్మరించడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం హిందూ వ్యతిరేకతకు పాల్పడుతోందని జనసేన పార్టీ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. ఈ రోజు శాసనసభలో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మరియు విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క నేడు ప్రవేశపెట్టన బడ్జెట్ లో మైనారిటీ సంక్షేమానికి 3769 కోట్లు కేటాయించి, దేవాదాయ శాఖను బడ్జెట్ లో విస్మరించడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి హిందూ దేవాలయాల మీద ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతోందని, ఈ విషయంలో తెలంగాణలోని మెజారిటీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ హిందూ వ్యతిరేక విధానాలను, వైఖరిని గమనించాలని బేతి మహేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దేవాలయాల్లో ముఖ్యంగా ధూపదీప నైవేద్యాలకు నోచుకోకుండా ఉన్న దేవాలయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి బడ్జెట్ లో నిధులు కేటాయించాల్సిన రేవంత్ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడమే కాకుండా మైనారిటీలకు హాజ్ యాత్ర వెళ్ళడానికి ఉచిత ప్రయాణం కల్పించి, ప్రభుత్వానికి ఒక్క రూపాయి ఆదాయం రాని మస్జిద్, దర్గాల అభివృద్ధికి మాత్రం నిధులు అధిక సంఖ్యలో కేటాయించడం మైనారిటీలకు కొమ్ము కాస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నారని బేతి మహేందర్ రెడ్డి ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ విధానాలను మెజారిటీ ప్రజలు గమనించాలని కోరుతూ, దేవాదాయ శాఖ ఆధీనంలో నడిచే దేవాలయాల్లోని హుండీలలో భక్తులు కట్న, కానుకలు సమర్పించవద్దని, మన హిందూ దేవాలయాల మీద వచ్చే ఆదాయానికి గండి పడ్డప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి వస్తుందని, అప్పుడే దేవాదాయ శాఖకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి హిందూ దేవాలయాల అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందని మెజారిటీ ప్రజలకు కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఘూలేలాల్ జీ స్ఫూర్తితో "సింధీ"లకు ప్రత్యేక గుర్తింపు

- దేశంలో ప్రాచీన, సాంస్కృతికంగా సమృద్ధి చెందిన చరిత్ర సింధీలది
- వ్యాపార, పారిశ్రామిక, సేవా రంగాల్లో ముందున్న సింధీ సమాజం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- సింధీల న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా కరీంనగర్ లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న కేంద్ర మంత్రి
- సింధీల వేడుకల్లో పాల్గొన్న బండి సంజయ్

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

భారతదేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా వ్యాపించి ఉన్న ఒక ప్రాచీన, సాంస్కృతికంగా సమృద్ధి చెందిన సమాజం సింధీలదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. దేశ విభజన సమయంలో సింధీ సమాజానికి విపరీతమైన నష్టం జరిగినా, ఝూలేలాల్ జీ స్ఫూర్తితో ఆయన చూపిన బాటలో నడుస్తూ ప్రత్యేక గుర్తింపును తిరిగి తెచ్చుకుంటూ తమ సంప్రదాయాలను కొనసాగిస్తున్న ఘనత సింధీ సమాజానిదేనని పేర్కొన్నారు. ఈరోజు సింధీల ఆర్యాధ్య దైవం ఝూలేలాల్ జయంతి. తెలుగు వారికి ఉగాది పర్వదినం మాదిరిగానే ఝూలేలాల్ జయంతి రోజే సింధీలు నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటారు. ఈ సందర్భంగా సింధీ సామాజిక వర్గం వారంతా కరీంనగర్ లోని గాంధీ రోడ్ వైశ్యా భవన్ సమీపంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. సింధీ యువకులు, మహిళలు ఉల్లాసంగా, ఉత్సాహంగా న్రుత్యం చేయగా, వారితో కలసి బండి సంజయ్ సైతం డ్యాన్సు చేశారు. అనంతరం సింధీలు నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సింధీ సామాజికవర్గాన్ని ఉద్దేశించి ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంశాలు... తెలుగు వారికి ఉగాది పర్వదినం ఎంతటి ప్రాధాన్యత ఉందో, సింధీ సమాజానికి ఈరోజు అంతటి ప్రాధాన్యత ఉంది. ఎందుకంటే ఈరోజు సింధీ సమాజానికి దైవ రక్షకుడు, సింధీ ప్రజల ఆరాధ్య దైవం, మార్గదర్శకుడైన భగవాన్ ఝూలేలాల్ జీ జయంతి. ఆ మహానుభావుడు పుట్టిన రోజునే సింధీ సమాజమంతా నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటోంది. ఈ వేడుకలనే "చేటీ చంద్" పర్వదినంగా భావిస్తూ సింధ్ సమాజం పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉంది."దేవుడు ఒక్కరే, మానవత్వం ఒక్కటే"నని చెప్పిన ఝూలేలాల్ జీ జీవితం ధైర్యం, ఐక్యత, అన్యాయానికి వ్యతిరేకంగా విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. కష్టకాలాల్లో ఇబ్బందులు ఎదురైనా అంతిమంగా సత్యమే గెలుస్తుందని, ఆ విశ్వాసమే మార్గాన్ని చూపుతుందని ఝూలేలాల్ జీ ఇచ్చిన సందేశం అన్ని మతాల కులాల ప్రజలందరికీ అనుసరణీయం. అన్ని మతాలను గౌరవించాలని, న్యాయం కోసం ధైర్యంగా నిలబడాలనే ఝూలేలాల్ జీ సందేశం చిరస్మరణీయం. ఝూలేలాల్ జీ బోధనలు నేటికీ ప్రేరణగా నిలుస్తోంది. "చేటీ చంద్" కేవలం పండుగ మాత్రమే కాదు. సింధీ సమాజ ధైర్యం, పునర్నిర్మాణం, ఆత్మవిశ్వాసానికి, సంస్కృతి, సంప్రాదాయాలకు ప్రతీక.భారతదేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా వ్యాపించి ఉన్న ఒక ప్రాచీన, సాంస్కృతికంగా సమృద్ధి చెందిన సమాజం సింధీలది. నిజానికి దేశ విభజన సమయంలో సింధీ సమాజానికి విపరీతమైన నష్టం జరిగింది. ఎందుకంటే వాళ్లు నివసించే "సింధ్" ప్రాంతమంతా పాకిస్తాన్ లోకి వెళ్లిపోయింది. ఆనాడు ఇళ్ళు, ఆస్తులు వదిలేశారు. వాళ్లు నిర్మించుకున్న దేవాలయాలు ధ్వంసమయ్యాయి. ప్రాణాలను కాపాడుకోవడానికి శరణార్థ శిబిరాల్లో తలదాచుకుని చాలా కాలం కష్టాలు ఎదుర్కొన్నారు. వారికి జరిగిన ఆస్థి, ఆర్థిక నష్టం చెప్పలేనిది. తమ స్వస్థలాలను, ఆస్తులను కోల్పోయారు. మొత్తం భూభాగాన్నే కోల్పోవడంతో ఆ ప్రాంతంతో ఉన్న భావోద్వేగ బంధం పూర్తిగా తెగిపోయింది. వాళ్లకు





సొంత రాష్ట్రం కూడా లేదు. అయినప్పటికీ ఝూలేలాల్ జీ స్ఫూర్తితో, ఆయన చూపిన బాటలో నడుస్తూ ప్రత్యేక గుర్తింపును తిరిగి తెచ్చుకుంటూ తమ సంప్రదాయాలను కాపాడుకుంటున్నారు. వ్యాపారం చేయడంలో సింధీలు దిట్ట. అందుకే ప్రపంచంలోనే అపర కుబేరుల స్థానంలో చోటు సంపాదించుకున్న అదానీ కుటుంబానివి సింధీ మూలాలే. బ్యాంకింగ్, ఆటోమొబైల్, ఎనర్జీ రంగాల్లో భారీ పెట్టుబడులు పెట్టి ప్రపంచవ్యాప్తంగా భారత వ్యాపార ప్రతిష్ట పెంచుతున్న హిందూజా గ్రూప్, ఫ్యూచర్ గ్రూప్ తోపాటు రిటైల్, మాల్స్, హాస్పిటాలిటీ రంగాల్లో దూసుకుపోతున్న లాల్ వాణీ గ్రూప్ యజమానులు కిషన్ ఆర్కే లాల్ వాణీ యజమానులు కూడా సింధీలే. అంతే కాదు... నేటి బాలీవుడ్ స్టార్ రణవీర్ సింగ్ సహా ఎంతో మంది సింధీ సమాజం నుండి ప్రముఖులు ఈ దేశానికి వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్నారు. బీజేపీ వ్యవస్థాపకుల్లో ఒకరైన అద్వానీ సింధీ కమ్యూనిటీకి చెందిన వారే. ఇంత గొప్ప చరిత్ర ఉన్న సింధీ ప్రజలు "ఝూలేలాల్ జీ" బాటలో నడుస్తూ మరింతగా రాణిస్తూ సమాజానికి సేవ చేయాలని, కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవాలని కోరుతున్నా.

## 49వ డివిజన్ కార్పొరేటర్ ఏన్నంలక్ష్మి ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ నగరపాలక సంస్థ49 వ డివిజన్ కార్పొరేటర్ ఏన్నం లక్ష్మి ప్రకాష్ ఆధ్వర్యంలో ఉగాది పరాప నామ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కార్పొరేటర్ లక్ష్మి ప్రకాష్ మున్సిపల్ కార్మికులందరికీ నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేసి , ఉగాది పచ్చడి, భక్షాలు, స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా కార్మికులందరినీ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు లంబు సుధాకర్ రెడ్డి, ముదుగంటి ప్రవీణ్, గాదగొని రమేష్ గౌడ్, జవాన్ లక్ష్మయ్య తో పాటు కార్మికులు పాల్గొన్నారు.




## ఆడంభరంగా అంకెల్లో ప్రవేశ పెడుతున్న బడ్జెట్,అమలు చేయడానికి మాత్రం ప్రభుత్వం దగ్గర డబ్బులు లేకుండా పోతున్నాయి

జిల్లా అభివృద్ధిపై బడ్జెట్లో ఎలాంటి ప్రస్తావన లేకపోవడం బాధాకరం

సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**



2023 డిసెంబర్ లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ప్రభుత్వాన్ని నడిపిస్తూ రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టే బడ్జెట్ చూస్తుంటే ఆడంబరంగా అంకెల్లో భారీ బడ్జెట్లను ప్రవేశపెడుతూ అమలు చేయడానికి మాత్రం ప్రభుత్వం దగ్గర డబ్బులు లేకుండా పోతున్నాయని సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2026 - 2027 సంవత్సరానికి గాను రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో 5 లక్షల ప్రమాద భీమా, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం,ఉద్యోగులకు ప్రమాద బీమా మంచిదైనప్పటికీ పేదలకు ఇండ్లు,పెన్షన్లు ఇవ్వకపోవడం దారుణమని,ఇందిరమ్మ ఇండ్లకు గతంలో కేటాయించిన 14వేల కోట్ల ను పెంచాల్సింది పోయి కేవలం 7వేల కోట్లు కేటాయించడం సరైంది కాదని, విద్య కు 20శాతం నిధులు కేటాయించాలని విద్యావేత్తలు చెబుతున్నప్పటికీ అమలు చేయకపోగా గత బడ్జెట్ కంటే స్వల్పంగా అంటే 0.65 శాతం పెంచడం పట్ల విద్యా రంగంపై ప్రభుత్వానికి చిన్న చూపు ఉన్నట్లు కనబడుతుంది. హైదారాబాద్ చుట్టుతనే విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం వివక్షత అవుతుందని,వైద్య రంగానికి 4.2 శాతం నిధులు కేటాయించడం సరైంది కాదని కనీసం 10 శాతం కేటాయించేది ఉండేనని అన్నారు. కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేకించి బడ్జెట్లో ప్రస్తావన లేకపోవడం దారుణమని, ఉత్తర తెలంగాణకే తల మాణికం లాంటి కరీంనగర్లో మానేరు రివర్ ఫ్రంట్ కేబుల్ బ్రిడ్జి పనుల పురోగతికి నిధులు కేటాయించలేదని, జిల్లాలోని ప్రాజెక్టులు, వాటి పరిధిలోని కాలువల నిర్మాణాలకు నిధులు కేటాయించకపోవడం సరైన మొత్తంగా బడ్జెట్ చూస్తే బారెడు అమలు మాత్రం మూరెడులా ఉందని పంజాల శ్రీనివాస్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## బడ్జెట్లో హామీలు, 6గ్యారెంటీల కు కేటాయింపులు లేవు

- బడ్జెట్ అంకెలు, మాటలు ఘనంగా కనిపించే గారడి...
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి....

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**



ఈసారి బడ్జెట్ లో నైనా 6 గ్యారంటీలు అమలు చేస్తారని ప్రజలు ఎంతో ఆశగా చూశారని , మళ్లీ వాళ్ళ ఆశలపై కాంగ్రెస్ నీళ్లు చల్లిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. బడ్జెట్లో కాంగ్రెస్ హామీలకు, ఆరూ గ్యారంటీలకు కేటాయింపులే లేవన్నారు. మహిళలకు రూ.2500 ఉసే లేదన్నారు. చేయూత కింద ఇస్తామన్నా రూ.4000 ల పింఛన్కు అతి గతి లేదన్నారు. తులం బంగారం కు ,. నిరుద్యోగ భృతి కి కేటాయింపులు లేవన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయని , బడ్జెట్ కాంగ్రెస్ హామీలకు అనుగుణంగా లేదని , బడ్జెట్ అంకెలు కేటాయింపులు , మాటలు ఘనంగా కనిపించే గారడి మాత్రమేనన్నారు. బడ్జెట్ కు విశ్వసనీయత లేదన్నారు.

## ఏజెన్సీ ప్రధాత 5 వ 6 వ షెడ్యూల్ సృష్టికర్త జై పాల్ సింగ్ ముండా కు ఘన నివాళి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ప్రతినిధి 20.**

చర్ల తుడుందెబ్బ కార్యాలయం లో మారంగు గొంకె జై పాల్ సింగ్ ముండా మార్చి 20 1970.న మరణించారని. 56 వ వర్ధంతి వేడుకలను గొండ్వాన సంక్షేమ పరిషత్ బృందం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ జై పాల్ సింగ్ ముండా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి నేతృత్వంలోని ఇండియన్ కాన్స్టిట్యూషన్ అసెంబ్లీ సభ్యునిగా ఆదివాసి తెగల అభివృద్ధి కోసం రాజ్యాంగంలో ఐదు ఆరు షెడ్యూల్ రూపకల్పన చేసిన ఆదివాసీ మేధావి ఆదివాసీ జాతికి చేసిన సేవలను కొనియాడారు. మన ఆదివాసీ జాతి జై పాల్ సింగ్ ముండా ను స్ఫూర్తి గా తీసుకొని యావత్తు ఆదివాసి సమాజం 5,6,షెడ్యూల్ లో ఉన్న యువత ప్రజలు స్ఫూర్తి తో ఉద్యమాలు కొనసాగించాలని ఈ సందర్భంగా అన్నారు. అదే విధంగా భారత రాజ్యాంగం లో పొందుపరిచిన ఏజెన్సీ చట్టాలను కాపాడాల్చిన బాధ్యత ప్రతి ఒక్క ఆదివాసీ పౌరుడి పై ఉందని ఈ సందర్భంగా గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూణేశీ వరప్రసాద్. కలం శ్రీను. మడప అనిల్ కుమార్. యలగల త్రిమూర్తులు. యలకం ఆదినారాయణ. ఇర్ప పండు. కలం వేణు.



## పెన్షనర్లకు నగదు రహిత వైద్యం

- బడ్జెట్ కేటాయింపుపై హర్షం
- రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారా అమలు చేయనున్న పథకాన్ని స్వాగతించిన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నేతలు
- పెండింగ్ ప్రయోజనాలు, పీఆర్సీ, డీఏలపై కూడా వెంటనే నిర్ణయాలు తీసుకోవాలి
- రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శి ఎం. సుబ్బయ్య, తాళ్ళూరి వేణు

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 20 :**

రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు నగదు రహిత వైద్య సేవలను రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారా అమలు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం, ఇందుకోసం ప్రస్తుత బడ్జెట్లో రూ.1056 కోట్లు కేటాయించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం. సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి తాళ్ళూరి వేణు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వారు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఇది ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రతకు ఎంతో ఉపయుక్తమవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు రంగాలకు చెందిన 461 ఆసుపత్రుల్లో 1999 రకాల వ్యాధులకు చికిత్స అందించేలా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమని వారు అన్నారు. ఈ పథకం ద్వారా ఉద్యోగులు, పెన్షనర్లు అత్యవసర సమయాల్లో ఆర్థిక భారాన్ని ఎదుర్కోకుండా సత్వర వైద్య సేవలు పొందవచ్చని తెలిపారు. ముఖ్యంగా పెన్షనర్లకు డిజిటల్ హెల్త్ కార్డు ద్వారా నగదు రహిత వైద్యం అందిస్తామన్న ప్రభుత్వ హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైద్య సేవలతో పాటు ఉద్యోగులు, పెన్షనర్లు ప్రమాదవశాత్తు మరణించిన సందర్భంలో రూ.1.20 కోట్ల ప్రమాద బీమా కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించడం కూడా శుభపరిణామమని సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల కుటుంబాలకు కొంత భరోసా లభిస్తుందని అభిప్రాయపడ్డారు. కొత్తగా ప్రవేశపెట్టిన ఈ ఆరోగ్య, భద్రతా పథకాల ద్వారా రాష్ట్రంలోని సుమారు 7 లక్షల 57 వేల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు నేరుగా ప్రయోజనం చేకూరే అవకాశం ఉందని వారు తెలిపారు. అయితే కేవలం ప్రకటనలతో సరిపెట్టకుండా, వాటిని అమలులోకి తీసుకురావడంలో ప్రభుత్వం వేగం పెంచాలని సూచించారు. అదేవిధంగా 2024 మార్చి నుంచి ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగుల రిటైర్మెంట్ ప్రయోజనాలకు సంబంధించి ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయింపులు చేసి, వారికి రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. పెండింగ్లో ఉన్న డి.ఏ కరువు భత్యం విడుదల చేయడంతో పాటు, పే రివిజన్ కమిటీ (పీఆర్సీ) నివేదికను ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఉద్యోగులు, పెన్షనర్లకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిలబెట్టుకోవాలని, తద్వారా ఉద్యోగులు, పెన్షనర్లలో నెలకొన్న ఆందోళనలకు ముగింపు పలకాలని వారు పేర్కొన్నారు. కొత్త పథకాల అమలుతో పాటు పెండింగ్ సమస్యల పరిష్కారంపైనా ప్రభుత్వం సమగ్ర దృష్టి సారించాలని సంఘం నాయకులు ఆ ప్రకటనలో కోరారు.




## ప్రాధాన్యతా రంగాలకు పెద్ద పీట

రాష్ట్ర బడ్జెట్ పై ఎమ్మెల్యే కవ్వంపల్లి వ్యాఖ్య

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం శాసనసభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర వార్షిక బడ్జెట్ లో ప్రాధాన్యతా రంగాలకు పెద్దపీట వేశారని మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వ్యాఖ్యానించారు.ఈ బడ్జెట్ లో వ్యవసాయం, విద్య,విద్యుత్, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనతోపాటు ఆరు గ్యారెంటీ పథకాల అమలుకు బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించారని ఆయన పేర్కొన్నారు. విద్యారంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ రంగం అభివృద్ధి కోసం రూ.26,674 కోట్లు కేటాయించడం సహేతుకమన్నారు.రైతుల సంక్షేమం, వ్యవసాయరంగం అభివృద్ధి కోసం ఆ శాఖకు రూ.23,179 కోట్లు కేటాయించడం ద్వారా ప్రభుత్వం రైతు పక్షపాతిగా నిలించిందన్నారు. అలాగే మరో కీలకమైన విద్యుత్ శాఖకు రూ. 21,285 కోట్లు కేటాయించడం శుభ పరిణామమని ఆయన పేర్కొన్నారు. బీసీ సంక్షేమానికి రూ.12,511 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి రూ.11,784 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి రూ.7,934 కోట్లు , మైనార్టీ సంక్షేమం.. రూ.3,769 కోట్లు కేటాయించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఉదాతరతను చాటుకున్నదని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం అధిక నిధులు కేటాయించారని, అందుకే ఈ బడ్జెట్ సబ్బండవర్ణాల సంక్షేమ బడ్జెట్ గా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యం ఇచ్చిందని, రూ. 50,713 కోట్లు కేటాయించడం ద్వారా వీటి అమలుపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను ప్రభుత్వం పటాపంచలు చేసినట్టయిందని ఆయన ఆయన పేర్కొన్నారు. బడ్జెట్ కేటాయింపులను పరిశీలిస్తే నిర్దేశించుకున్న ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా నిధుల కేటాయింపు జరిగినట్టుగా విదితమవుతోందని ఆయన పేర్కొన్నారు. మంచి బడ్జెట్ రూపకల్పన చేసిన రాష్ట్ర ప్రభుత్వాన్ని, బడ్జెట్ ప్రవేశపెట్టిన రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను డాక్టర్ కవ్వంపల్లి అభినందించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా మోసపూరితంగా ఉంది

### బీసీ ఎస్సీ ఎస్టీ నిధుల కేటాయింపులో వివక్ష

### బి ఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరి శంకర్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**



తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఈరోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ తెలంగాణ ప్రజలను ముఖ్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ నిధుల కేటాయింపులో వివక్ష చూపెట్టడం జరిగింది. ఈ బడ్జెట్లో ఆరు గ్యారంటీలో ఊసే లేదు. మూడు లక్షల ఇరవై నాలుగు కోట్ల రెండు వందల ముప్పై నాలుగు కోట్ల రూపాయలతో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఇది పూర్తిగా అంకెల గారడి మాత్రమే.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు ప్రకటించిన బీసీ డిక్లరేషన్ బీసీల సంక్షేమానికి ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పి ఇప్పుడు కేవలం 12 వేల కోట్లు మాత్రమే బడ్జెట్లో పెట్టి బీసీలను నయవంచనకు గురిచేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం వృద్ధులకు పెన్షన్ 4 వేల రూపాయల పింఛన్ ఇస్తామని చెప్పి అదేవిధంగా ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమానికి నిధులు మంజూరులో వివక్ష చూపారు. పేదల ఆరోగ్యానికి గాలికి వదిలేశారు. ఈ బడ్జెట్లో విద్య వైద్యానికి సరైన నిధులు కేటాయింపు చేయలేదు . మహిళలకు నెలకు రెండు వేల ఐదు వందల రూపాయలు ఇవ్వకుండా మహిళలను మభ్యపెట్టింది. రాజీవ్ యువ వికసం పేరుతో రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న ప్రభుత్వం నిరుద్యోగ భృతి విషయంలోయువకులను నిరుద్యోగులను గొంతు కోసింది. తెలంగాణలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను మోసం చేసే బడ్జెట్ ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారని బి ఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ ఒక ప్రకటన లొ తెలిపారు.

# ఖపువ్వాడ నగర్ గ్రామం లో రంజాన్ తోఫా లు పంపిణి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 20**

రఘునాథపాలెం: మండల కేంద్రం లోని పువ్వాడ నగర్ గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత రెడ్డి నేతృత్వం మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు దీవెనలతో పేద ముస్లిం ల కొరకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున రంజాన్ తోఫా పువ్వాడ నగర్ గ్రామం లో గ్రామ సర్పంచ్ షేక్ సిద్దిక్ అద్వర్యం లో జిల్లా మైనారిటీ నాయకులు, పువ్వాడ నగర్ గ్రామ ఇంచార్జ్ అశ్రీఫ్ ముఖ్య అతిధి గా పాల్గొని రంజాన్ త్ఫాలు అందించారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ ఆదురి రాణి, మద్దిరాల శ్రీదేవి, సూరబోయిన రజిత,జరీన, రఫీ,శివ, ఇస్మాయిల్, రాజు,తదితరులు పాల్గొన్నారు.



# కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 19:**

శ్రీ పరాభవ నామ తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్థానిక స్వర్ణ భారతి కల్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో సాగింది. కార్యక్రమానికి హాజరైన సభ్యులు, కుటుంబ సభ్యులు ఉగాది పర్వదినానికి సంబంధించిన ప్రత్యేకతను ఆనందంగా ఆస్వాదించారు.ఈ సందర్భంగా పండితులు రాజశేఖర్ సిద్దాంతి ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవతలకు నైవేద్యాలు సమర్పించారు. సంఘం అధ్యక్షుడు కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము దంపతులు పూజా కార్యక్రమాలను నిర్వహించి, సమాజ శ్రేయస్సు, ఐక్యత కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం నిర్వహించిన పంచాంగ శ్రవణం కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. పండితులు కొత్త సంవత్సర ఫలితాలను వివరిస్తూ, ప్రజలకు శుభ సూచనలు అందించారు. కార్యక్రమం అనంతరం సభ్యుల మధ్య ఉగాది పచ్చడి పంపిణీ చేసి, పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ వేడుకలు సంఘ ఐక్యతను మరింత బలోపేతం చేయడంతో పాటు, సంప్రదాయాలను కొత్త తరాలకు పరిచయం చేసే వేదికగా నిలిచాయి. ఈ వేడుకల్లో సంఘం పెద్దలు నున్నా మాధవరావు, వేజెళ్ల సురేష్, కృష్ణయ్య, శరత్, కృష్ణమూర్తి పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు. అలాగే సంఘ ఉపాధ్యక్షురాలు కర్నాటి రమాదేవి, సహాయ కార్యదర్శి వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, నల్లమల ఆనంద్, మేదరమెట్ల స్వరూప రాణి, పోతినేని భూమేశ్వరరావు, కోలేటి నవీన్, నంబూరి ప్రసాద్, తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవి కుమార్, బతినేని ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.




# ఇస్నాపూర్‌లో అక్రమ భవనంలో కొత్త స్కూల్... విద్యార్థుల భవిష్యత్తే రిస్క్!

### నిబంధనలు ఉల్లంఘించిన స్కూలు పర్మిషన్‌పై విమర్శలు

**పటాన్ చెరు/ నేషనలిస్ట్ వాయిస్:**

ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో నిర్మాణ దశలో ఉన్న భవనంలో నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రారంభిస్తున్న "ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్" యాజమాన్యానికి అధికారులు పర్మిషన్ మంజూరు చేయడం స్థానికుల్లో తీవ్ర విమర్శలకు గురి చేస్తోంది. భవనం పూర్తిగా నిర్మాణం కాకుండానే విద్యార్థుల అడ్మిషన్లు ప్రారంభించడంతో ప్రభుత్వ అనుమతులు పై ప్రశ్నార్థకం నెలకొంది.

**ఇస్నాపూర్ 372 సర్వేలో అక్రమ భవన నిర్మాణం**

ఇస్నాపూర్ సర్వే నంబర్ 372లో అధికారుల అనుమతి లేకుండానే బిల్డర్ చతురస్త్ర భవనాన్ని నిర్మించాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంకా నిర్మాణ దశలోనే ఉన్న ఆ భవనాన్ని లీజ్‌కు తీసుకొని ప్రైవేట్ స్కూల్ స్థాపించడం స్థానిక నిర్మాణ నియమాలను విప్పుగా ఉల్లంఘించిన ఉదాహరణగా గుర్తిస్తున్నారు."భవనం పూర్తి కాకుండానే స్కూల్ ప్రారంభం"ప్రస్తుతం ఆ భవనం పూర్తిగా నిర్మాణం కాకపోవడమే కాకుండా, రోడ్డు లేకుండా, ప్లేగ్రౌండ్ లేకుండా, ఎమర్జెన్సీ సౌకర్యాలు లేకుండా ఉందని స్థానిక నివాసులు చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో స్కూల్ పర్మిషన్ ఇవ్వడం విద్యార్థుల భద్రతకు ప్రమాదకరంగా మారిందని వాపోతున్నారు.

**లీగల్ వివాదం నడుస్తుండగానే పర్మిషన్ ఎలా?**

అక్రమంగా నిర్మించిన భవనం పై చట్టపరమైన వివాదాలు నడుస్తున్నా, సంబంధిత అధికారులు వెంటనే పర్మిషన్ ఇవ్వడం పై ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. ఇలాంటి సందర్భంలో పర్మిషన్ ఇవ్వడం వాటాదారుల భద్రతను ప్రమాదంలో పెట్టే చర్యగా ఉన్నదని ఆందోళన వ్యక్తమవుతోంది.యాజమాన్యం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోంది డీఈవో అనుమతి దొరికిన వెంటనే యథేష్టంగా ప్రచారం చేస్తూ, అడ్మిషన్లు తీసుకుంటున్నామంటూ స్కూల్ యాజమాన్యం బహిరంగంగా ప్రకటనలు ఇస్తోంది. ఇది ప్రాణహితుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నట్లు స్థానికులు విమర్శిస్తున్నారు.

**మున్సిపల్, ఎంఈఓ కార్యాలయాల్లో పిర్యాదులు**

ఇస్నాపూర్ మున్సిపల్ ఆఫీసులోను, ఎంఈఓ కార్యాలయంలోను ఈ విషయంపై పిర్యాదులు చేసిన మున్సిపల్ కౌన్సిలర్లు మచ్చ కిషోర్ రెడ్డి, ఎల్లకొండ రాహుల్ రెడ్డి, బూరిగారి నరేందర్ రెడ్డి తదుపరి చర్యలను డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన ఈ స్కూల్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

**"చర్యలు తీసుకోవాలి" డిమాండ్**





సంబంధిత ఎంఈఓ, డి ఈ ఓ అధికారులు వెంటనే ఈ అక్రమ భవనంలో నెలకొన్న "ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్" పై చర్యలు తీసుకొని, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కౌన్సిలర్లుషన్ డిమాండ్ చేశారు. స్థానికులు, తల్లిదండ్రులు కూడా ఈ అంశంపై తీవ్ర ఆందోళనతో ఉన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకోకపోతే బీ జే పీ కి పతనం తప్పదు

### పోచంపల్లి లో మార్చ్ 23 న జరిగే ధర్నా కరపత్రాలను ఆవిష్కరించిన హమాలీ కార్మికులు

### పి వై ఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ

**నేషనలిస్ట్ వాయిస్యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 20**

యాదాద్రి భువనగిరి జిల్లా, కార్మికుల శ్రమను దండిగా జలగలా జుర్రుకోవడానికి ముందుకు తెస్తున్న 4 లేబర్ కోడ్ ల వలన కార్మికులకు,ఉద్యోగులకు, శ్రమ మీద ఆధారపడిన అందరికీ తీవ్ర నష్టం పొంచి ఉన్నదని పీ వై ఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ అన్నారు. 4 లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకోవాలని కేంద్ర బీ జె పీ మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ పిలుపు మేరకు మార్చ్ 23 న హైదరాబాద్ లేబర్ కమిషనరేట్ ముందు జరిగే ధర్నా కరపత్రాలను పోచంపల్లి లో హమాలీ కార్మికులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ,ఈ కోడ్ లు వేతనాలు పెంచాలని అడిగే హక్కును హరించివేస్తాయని,క్రమబద్ధీకరణను లేకుండా చేస్తుందని,8 గంటల పనిని రద్దు చేసి 12 గంటలు పనిని ముందుకు తెస్తుందని,సమ్మెలు చేసే హక్కును,యూనియన్ లు పెట్టుకునే స్వేచ్ఛను నిర్మూలిస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం,లాభాల్లో ఉన్న వాటన్నింటినీ కూడా అమ్మివేయడానికే ఈ 4 లేబర్ కోడ్ లు ఉపయోగపడతాయని ఈ కోడ్ ల వల్ల కార్మికులకు ఎలాంటి ప్రయోజనాలు లేవని అన్నారు.స్పష్టం చేశారు.బడా కార్పోరేట్,పారిశ్రామిక వేత్తల ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపర్చుతాయని, మరింత సంపన్నులను చేస్తూ కార్మికుల ఉనికిని ప్రశ్నార్థకం



చేస్తాయని,కార్మికులు నిర్ద్వందంగా ఈ లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు అవిశ్రాంతంగా పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ అధ్యక్షుడు తంగెళ్ళ సత్తయ్య,సైదుగాని అచ్చయ్య,రావుల చెన్నయ్య,చింతల లక్ష్మయ్య,సైదులు గాని ఎల్లయ్య,మైల వెంకటేశం, రావుల పోచయ్య,గుణముని నరసింహ,చెక్క శీను,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన నామ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 20**



బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రంజాన్ నెలకు ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యతను వివరించారు. రంజాన్ మాసం త్యాగం, నియమం, సేవా భావానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. ఉపవాస దీక్షలు పాటిస్తూ ఈ పవిత్ర మాసం మనిషిలో సహనం, కరుణ, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీ సంక్షేమం కోసం ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టి, ముస్లిం సోదరుల అభివృద్ధి కోసం కట్టుబడి పని చేశారని ఈ సందర్భంగా నామ తెలియజేశారు. ముఖ్యంగా ముస్లిం సమాజం ఆర్థికంగా, విద్యా పరంగా వృద్ధి సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలిపారు. షాదీ ముబారక్ పథకం ద్వారా పేద ముస్లిం కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందించినట్లు, మైనార్టీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించినట్లు వివరించారు. అలాగే మైనార్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, విదేశీ విద్యా సహాయం, వృత్తి ఆధారిత శిక్షణ కార్యక్రమాలు అమలు చేసినట్లు తెలిపారు. డ్రైవర్ ఎంపవర్మెంట్ (ఓనర్ కమ్ డ్రైవర్) పథకం కింద సబ్సిడీతో మైనారిటీ కార్పొరేషన్ ద్వారా యువతకు కార్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా తాను ఎంపీ గా గెలిచిన రెండు సార్లు కూడా 15వ, 17వ లోక్ సభల్లో మైనార్టీల సమస్యలు పైన మాట్లాడటం తో ముస్లిం రిజర్వేషన్స్ విషయమై నాటి కేసీఆర్ ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన తీర్మానం ఆమోదించాలని పార్లమెంట్ సాక్షిగా పోరాటం చేసానని నామ గుర్తు చేసారు. నాటి బీఆర్ఎస్ పాలన లో మసీదుల అభివృద్ధి, దర్గాల సంరక్షణ, హజ్ యాత్రికులకు సౌకర్యాలు కల్పించడం వంటి చర్యలు తీసుకున్నారని నామ పేర్కొన్నారు. ముస్లిం సోదర సోదరీమణుల అభ్యున్నతికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని నామ తెల్పడంతో పాటు రంజాన్ పర్వదినం ప్రతి ఇంట ఆనందం, ఆరోగ్యం, శాంతి, సంపద, శుభ ఫలితాలు నింపాలని నామ ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన సర్పంచ్ షేక్ సిద్దిక్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 20**

రఘునాథపాలెం:మండల కేంద్రం లోని పువ్వాడ నగర్ గ్రామం లో తెలంగాణ ప్రజా ప్రభుత్వం వారి సహకారం తో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు దీవెనలతో నిర్మించబడిన షేక్ చాంద్ బీ ఇందిరమ్మ ఇంటిని పువ్వాడ నగర్ గ్రామ సర్పంచ్ షేక్ సిద్దిక్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి మహేష్, ఉపసర్పంచ్ ఆదురి రాణి, వార్డ్ మెంబెర్ శ్రీదేవి, గోపి, తదితరులు పాల్గొన్నారు.







# సంస్కృతి, సాంప్రదాయాలు, ధర్మ పరిరక్షణ ధ్యేయంగా ఆర్ఎస్ఎస్ వందేళ్ల ప్రయాణం

**- డాక్టర్ జి ఒక యుగ ద్రష్ట - విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి ఆయాచితుల లక్ష్మణరావు**

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు, ధర్మ పరిరక్షణ ధ్యేయంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వందేళ్ల ప్రయాణం కొనసాగిందని విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి ఆయాచితుల లక్ష్మణరావు అన్నారు. ఆర్ఎస్ఎస్ కరీంనగర్ ఆధ్వర్యంలో పరమ పూజనీయ డాక్టర్ హెడ్గే వార్ జయంతి , ఉగాది ఉత్సవ వేడుకలు నగరంలోని రెవెన్యూ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త గా హాజరైన ఆయన మాట్లాడుతూ పరమ పూజనీయ డాక్టర్ జి ఒక గొప్ప దేశభక్తుడు, భావితరాలకు ఒక ఆదర్శ మూర్తిగా వెలుగొందిన నాయకుడు అని కొనియాడారు. కళ్ళకు కనిపించే దృశ్యంను చూడడాన్ని దృష్టి అంటారని, భవిష్యత్తులో జరగబోయే దాన్ని ఊహించి పని ప్రారంభించే వారిని ద్రష్ట అంటారని, అలా డాక్టర్ జి భవిష్యత్తులో జరగబోయే దానిని ఊహించిన గొప్ప వారని అందుకే డాక్టర్ జి ని యుగ ద్రష్ట అంటారని తెలిపారు. 1889లో జన్మించిన డాక్టర్ జి చిన్న వయసులోనే దేశం స్థితి, దేశ బానిసత్వం గురించి ఆలోచించేవారని, స్కూల్లో చదువుకునే వయసులోనే వందేమాతరం ఉద్యమాన్ని నిర్మాణం చేశారన్నారు. వైద్య విద్యను అభ్యసించిన డాక్టర్ జి ఉద్యోగ ప్రయత్నాలు చేయకుండా తన జీవితాన్ని దేశం కోసం అంకితం చేయాలనే సంకల్పం తీసుకున్నారన్నారు. ఆ రోజుల్లో డాక్టర్ జి కాంగ్రెస్ లో ఒక ముఖ్య నాయకుడిగా పనిచేశారని, గాంధీజీ ఇచ్చిన పిలుపు మేరకు ఉప్పు సత్యాగ్రహం చేసి తొమ్మిది నెలలు జైలు శిక్షణ కూడా అనుభవించారని తెలిపారు. డాక్టర్ జి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొంటూనే అసలు ఈ దేశం ఎందుకు పరాధీనమైంది ..? దేశ భవిష్యత్తు ఏంటి అనే ఆలోచన ఆయన మదిలో మొదలైందన్నారు. దేశ పరం వైభవ స్థితి కోసం, దేశంలో జాతీయవాదం బలపడాలనే ఆకాంక్షతో, మన సంస్కృతి సాంప్రదాయాలు ధర్మ స్థాపన సంకల్పంతో 1925 లో డాక్టర్ జి ఆర్ఎస్ఎస్ ను స్థాపించారని తెలిపారు. పట్టుమని పదిమంది కూడా లేని చిన్నపిల్లలతో ప్రారంభించిన సంఘం నేడు ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆవిర్భవించిందన్నారు. దేశంలోని అనేక రంగాల్లో ఆర్ఎస్ఎస్ లోని అనేక విభాగాలు పనిచేస్తున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్ కింద పనిచేసే అనేక సంస్థలు , ఆర్గనైజేషన్ లు దేశ హితం, ఐక్యత కోసం తమవంతుగా కృషి చేస్తూ ముందుకుకొనసాగుతున్నాయన్నారు. జాతీయ భావన, ఐక్యత లేని ఏ దేశం కూడా మనగడ సాధించలేదన్నారు. నేడు ప్రపంచంలోని అనేక దేశాలు ఐక్యత లేని కారణంగా ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని, యుద్ధాలు చేసుకునే స్థితికి వచ్చాయన్నారు. జాతీయవాదం, ఐక్యత తో నే భారత దేశం నేటికీ వర్ధిల్లుతుందన్నారు. సంఘం వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు సమాజంలోకి పంచ పరివర్తన్ తో ముందు కొనసాగుతుందన్నారు. ముఖ్య అతిథి కోటా విద్యా సంస్థల చైర్మన్ దబ్బేట అంజి రెడ్డి





మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ లో పనిచేసే స్వయం సేవకులు సమాజం కోసం ఎంతో కమిట్మెంట్తో పనిచేస్తారని తెలిపారు. ఆర్ఎస్ఎస్ కు తాను ఒక బార్న్ స్టూడెంట్ లాంటి ( ఇప్పుడే పుట్టిన బేబీ ) వాడిన న్నారు. తన పిల్లలను మాత్రం ఆర్ఎస్ఎస్ చూపించిన మార్గంలోనే ముందుకు తీసుక వెళుతున్నట్లు చెప్పారు. కార్యక్రమాన్ని ముందు ఉగాది ఉత్సవ వేడుకల్లో భాగంగా పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ సంఘ చాలక్ చక్రవర్థుల రమణాచార్యులు, జిల్లా సంఘచాలక్ దుర్శెట్టి నిరంజనా చారి, నగర సంఘచాలక్ హన్మాండ్ల శ్రీనివాసరెడ్డి , లతోపాటు స్వయంసేవకులు , పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# శ్రమ దోపిడికి గురిచేసే 4 లేబర్ కోడ్ ల అమలును వెనక్కి తీసుకోవాలి

**మార్చ్ 23 న,హైదరాబాద్ సెంట్రల్ లేబర్ కమిషనరేట్ ముందు జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి**

**ఆర్.జనార్ధన్,ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**నేషనలిస్ట్ వాయిస్ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో మార్చి 20**

కార్మికులను కట్టు బానిసలుగా చేసే నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ ల అమలును వెంటనే బీ జే పీ మోడీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని,లేదంటే కార్మిక వర్గం నుండి తీవ్ర ప్రతిఘటనను చవిచూడాల్సి వస్తుందని ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జనార్ధన్ కేంద్ర బీ జే పీ మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం నాడు సంస్థాన్ నారాయణ పురం మండలం లచ్చమ్మగూడెం లో బ్రిటీష్ సామ్రాజ్యవాద దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం,సమానత్వం కోసం పోరాడి వీరమరణం పొందిన కామ్రేడ్ షాహిద్ భగత్ సింగ్,కామ్రేడ్ రాజగురు,కామ్రేడ్ సుఖ్ దేవ్ ల వర్ధంతి రోజైన మార్చ్ 23 న,హైదరాబాద్ లేబర్ కమిషనరేట్ ముందు జరిగే మహా ధర్నాకు సంబంధించిన గోడ ప్రతులను ఐ ఎఫ్ టి యు,ప్రజా సంఘాల నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ,రోజుకు 8 గంటల పనిని 12 గంటలకు పెంచుతూ,శ్రమకు తగిన ఫలితాన్ని పొందలేని,పర్మనెంట్ చేయలేని,కనీస వేతనాలు,మెరుగైన సౌకర్యాలను కల్పించలేని,కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ పేరిట కార్మికులపై అదనపు పని భారాన్ని పెంచి,హక్కులను,స్వేచ్ఛను హరించివేస్తూ గాలి,నీరు, ఎలాంటి చట్ట బద్ధ హక్కులు,సౌకర్యాలు లేకుండా చేస్తూ,శాశ్వత ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ కార్మికులను నియమిస్తూ నయవంచనకు గురి చేసే 4 కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను బీ జే పీ మోడీ ప్రభుత్వం ఏప్రిల్ ఒకటి నుండి అమలు చేయ పూనుకున్నదని, యాజమాన్యాలకు తొత్తులుగా మారి,కార్మికుల ఉనికికి,భవిష్యత్ కు అత్యంత ప్రమాదాన్ని తెచ్చిపెడుతుందని, 4 లేబర్ కోడ్ లు కార్మికులకు ఉరితాళ్లుగా మారే ప్రమాదం ఉన్నదని,అందుకని మోడీ కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకొనే విధంగా పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పీ ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆర్.సీత,ఐ ఎఫ్ టి యు హైదరాబాద్ సిటీ నాయకులు కొర్ర మంగ్ల జిల్లా నాయకులు కొర్ర సర్వన్,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా నాయకులు గుదే అచ్చయ్య,మందడి అమరేందర్ రెడ్డి,పీ వై ఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ, కొర్ర బుజ్జి,దోటి భిక్షం,గుదే సత్తెమ్మ,ప్రజా సంఘాల నాయకులు పోతగల్ల నర్సింహా,గొరుగంటి ముత్యాలు,మానుపాటి యాదయ్య,పి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# నవోదయ ప్రవేశ పరీక్షలో 2వ ర్యాంక్ సాధించిన కేపీఎస్ విద్యార్థిని

**కోరుట్ల, నేషనలిస్ట్ వాయిస్**

కొరట్ల పబ్లిక్ స్కూల్ (ఖురా) విద్యార్థిని నేమూరి నిత్యశ్రీ, జగిత్యాల జిల్లా స్థాయి జవహార్ నవోదయ ప్రవేశ పరీక్షలో ద్వితీయ స్థానం సాధించినదని పాఠశాల కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేమూరి సురేష్, సంధ్య దంపతుల కుమార్తె అయిన నిత్యశ్రీ, ఈ పరీక్షలో 96.25 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో 2వ ర్యాంక్ సాధించినదని , ఖురాలో అందిస్తున్న నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, మరియు ఉపాధ్యాయుల తల్లితండ్రుల ప్రోత్సాహం వల్లే ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమవుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కొలహాపూర్- మణుగూరు ట్రైన్ రిస్టోరేషన్ రిక్వెస్ట్

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 20, పినపాక ప్రతినిధి.**




కొలహాపూర్ –మణుగూరు ట్రైన్ సర్వీస్ రద్దు అయ్యి ఇప్పటికే సంవత్సరం దాటింది. ఈ ట్రైన్ తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం మరియు మహబూబాబాద్ జిల్లాల ప్రజలకు చాలా అవసరమైన రైలు. కర్ణాటక రాష్ట్రంలో ప్రజాప్రతినిధులు ఈ రైలు పునరుద్ధరణ కోసం రైల్వే మినిస్టర్ మరియు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు లేఖలు రాసి, ప్రజల సమస్యలపై స్పందిస్తున్నారు. ఇది నిజంగా ప్రజల ప్రయోజనం కోసం చేసే మంచి ప్రయత్నం. కానీ తెలంగాణలో ఈ ముఖ్యమైన ట్రైన్ గురించి ఇంకా పెద్దగా స్పందన కనిపించడం లేదు. ఈ రైలు సికింద్రాబాద్ నుండి భువనగిరి , వరంగల్ , మహబూబాబాద్ మార్గంగా వెళ్లి మణుగూరు వరకు వెళ్తుంది. ఈ మార్గంలో వేలాది మంది ప్రయాణికులు ఈ సేవ కోసం ఎదురుచూస్తున్నారు.అందువల్ల సంబంధిత ప్రజాప్రతినిధులు భువనగిరి ఎంపీ, వరంగల్ ఎంపీ మరియు మహబూబాబాద్ ఎంపీ ఈ విషయాన్ని రైల్వే మినిస్టర్ మరియు రైల్వే బోర్డు దృష్టికి తీసుకెళ్లి కొలహాపూర్ మణుగూరు ట్రైన్ సర్వీస్ ను త్వరగా పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని వినమ్రంగా కోరుతున్నాము. ఈ రైలు పునఃప్రారంభం అయితే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనం.



# ఫీడర్ ఛానల్ కాల్వ కట్టకు మరమ్మత్తులు చేయించిన గ్రామ సర్పంచ్

**నేషనలిస్ట్ వాయిస్యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 20**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(యం)మండలం రాయి పల్లి గ్రామ శివారు వద్ద శుక్రవారం వీర్ల చెరువు లోకి రాయిపల్లి అనకట్ట కత్వ నుండి ఫీడర్ ఛానల్ ద్వారా కాళేశ్వరం జలాలు వదలడం వల్ల వరద ఎక్కువ వచ్చి చాలా రోజుల క్రితం కాల్వ కట్ట తెగిపోవడం జరిగింది దీనిని ఎవరు పట్టించుకోపోవటం వల్ల సమీప రైతులు,ప్రజలు ఇచ్చిన సమాచారాన్ని అందుకున్న ఆత్మకూరు సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ ఆదేశానుసారం జెసిబి సహాయంతో మరమ్మత్తులు చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్,ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్,రాయిపల్లి గ్రామమాజీ సర్పంచ్ పంజాల వెంకటేష్ గౌడ్,పైల్ల ప్రశాంత్ రైతులు కొల్లు నాగిరెడ్డి,జిల్లాల మల్లారెడ్డి,నర్సయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు

**- రాష్ట్ర బడ్జెట్లో వైద్య, ఆరోగ్యశాఖకు కేవలం,13,679 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయం**

**- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి**

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 20, పినపాక ప్రతినిధి**



పేదల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని, రాష్ట్ర బడ్జెట్ లోవైద్య, ఆరోగ్యశాఖకు కేవలం 13,679 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయం అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. బడ్జెట్ లో వైద్య, ఆరోగ్యశాఖకు నిధుల కేటాయింపు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకపక్క రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల వలన పేదలు తమ జీవనాన్ని కొనసాగించడమే కష్టం అవుతున్న ప్రస్తుత పరిస్థితులలో వారు అనారోగ్యాల పాలు అయితే మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా పరిస్థితితయారవుతుందన్నారు. ప్రైవేట్ వైద్యం పేదలకు అందని ద్రాక్షలా తయారై, ప్రభుత్వ ఆసుపత్రులే వారికి ఆసరగా నిలుస్తున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి, పేదల ఆరోగ్యాలను కాపాడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్ర బడ్జెట్లో వైద్య ,ఆరోగ్యశాఖకు నిధుల కేటాయింపు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యార్థులకు తీవ్ర అన్యాయం

**బడ్జెట్లో ఫీజురియంబర్స్మెంట్ కు నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు**

**విద్యారంగానికి కేటాయించిన 26674 కోట్లల్లో ఎంప్లాయిస్ జీతాలకే 24వేల కోట్లు పోతాయి**

**అణిచివేత ఎక్కువైతే తుపాకులు పట్టే రోజులు వస్తాయి - పల్లగొర్ల మోదీరాందేవ్**

**నేషనలిస్ట్ వాయిస్ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో మార్చి 20**

ఉమ్మడి నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం నార్కెట్ పల్లి బడ్జెట్లో విద్యారంగానికి నిధులు కేటాయించకుండా అన్యాయం చేశారన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగాన్ని తీవ్ర అన్యాయం చేసిందన్నారు.శుక్రవారం నార్కట్పల్లి బీసీ భవన్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3.24లక్షల కోట్ల బడ్జెట్లో విద్యా రంగానికి కేవలం 8% అంటే 26674నిధులు కేటాయించడం అన్యాయం రాజ్యాంగం లోని కోటరీ కమిషన్ విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 20% నిధులు కేటాయించాలంటే కేవలం 8 శాతం నిధులు కేటాయించడం అన్యాయం ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ల ఊసే లేదు 4000 నిరుద్యోగ భృతి రెండు లక్షల ఉద్యోగాలను గోవింద కొట్టారు ప్రభుత్వానికి మూసి ప్రాజెక్టు ఫోర్త్ సిటీకి లక్షల కోట్లు ఉంటాయి అలాగే స్కైవర్లు ఫ్లై ఓవర్లు నిర్మించడానికి డబ్బులు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు లేవంటారా కమీషన్లు వచ్చే పథకాలకే బడ్జెట్ కేటాయింపులు చేశారు.ఇతర రాష్ట్రాల విద్యకు ప్రాధాన్యమిస్తూ వాళ్ల రాష్ట్ర బడ్జెట్లో బీహార్ 19 శాతం నిధులు మధ్యప్రదేశ్ 17%, రాజస్థాన్ 16%, కేరళ 14%



పక్కనున్న తమిళనాడు 13.5% నిధులు ఆయా రాష్ట్రాలు విద్యకు,పెద్దపీట వేసి పరిపాలన చేస్తుంటే తెలంగాణలో మాత్రం విద్యార్థులను బిచ్చ బతుకులు చేసింది ప్రభుత్వం, చేసిన 10 లక్షల కోట్ల అప్పుల్లో విద్యారంగానికి ఒక్క రూపాయి గిట్ల కేటాయించలేదు అయినా అప్పులు మాత్రం పేదలపై మోపుతున్నారు బడ్జెట్లో సంక్షేమ హాస్టళ్లకు,మెస్చార్జీలు ఇస్తామన్న ఆలోచన లేదు విద్యా కమిషన్ను వెంటనే ఇంప్లిమెంట్ చేయాలి యూనివర్సిటీల అభివృద్ధి చేస్తామని చెప్పి నీరుగాయించారు.కొత్త యూనివర్సిటీల మాటే లేదు విద్యను వ్యాపారం చేయొద్దని భారత రాజ్యాంగంలో ఉన్న విద్యని వ్యాపారస్తుల చేతులో పెట్టి విద్యార్థులతో చెలగాటలాడుతున్నారు.ఈ ప్రభుత్వ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే విద్యార్థిల సమస్యలను పరిష్కరించాలి బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20% నిధులు కేటాయించాలి పేద విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నారు.లేనిఎడల ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున మిలిటెంట్ ఉద్యమాలు చేస్తాం కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎంపీ మంత్రులను గెలవుట్ చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, నాగిళ్ల యాదయ్య, మేకల రాములు,లతీఫ్,కప్పల నరసింహా,పీట్ల దుర్గయ్య, మొయినుద్దీన్,బాలు, రుద్రారం యాదయ్య, మత్స్యగిరి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ తోఫా పంపిణీ చేసిన తహసీల్దార్ మణిదర్

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 20,పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని అశ్వాపురం మండల కేంద్రంలోని జామా మసీద్ వద్ద గురువారం తహసీల్దార్ మణిదర్ 120 ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్ల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవం, సౌభ్రాతృత్వంతో కలిసి జీవించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. రంజాన్ పండుగ ప్రేమ, సేవా భావం, సహనానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అలాగే మండలంలోని మస్జీద్ ల అభివృద్ధి, అవసరాల కొరకు రూ 50 వేలు ప్రభుత్వం విడుదల చేయడం పట్ల సభ్యులు కమిటీ సభ్యులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అశ్వాపురం సర్పంచ్ బానోత్ సదర్ లాల్, ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షుడు మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె ఖదీర్,,జమ మస్జీద్ కమిటీ సభ్యులు షబ్బర్,హుస్సేన్, బాజీ వహీద్, సాదిక్, మస్జీద్ సభ్యులు పాల్గొన్నారు.






# నూతన బస్ స్టాఫ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం


**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 20, పినపాక ప్రతినిధి.**

మోరంపల్లి బంజర్ గ్రామ పంచాయితీ జింకలగూడెం గ్రామం లో, సారపాక ఐటీసీ వారి సౌజన్యంతో నిర్మించబడిన నూతన బస్ స్టాప్‌ను స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఘనంగా ప్రారంభించారు. ఈ నూతన బస్ స్టాప్ గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండనుందని, ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రజల దైనందిన జీవితానికి మరింత సౌలభ్యం కలుగుతుందని ఆయన తన ప్రసంగంలో పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ, మాజీ గ్రాజూ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, స్థానిక సర్పంచ్, బొర్రా సుభద్ర, ఎంపీడీవో జమాలా రెడ్డి, బుర్గంపహాడ్ మండల అద్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి మోరంపల్లి బంజర్ గ్రామ అద్యక్షులు వీరారెడ్డి పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ, ఐటీసీ సంస్థ గ్రామీణ అభివృద్ధికి చేస్తున్న సేవలను ప్రశంసించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా గ్రామాల అభివృద్ధి వేగవంతమవుతుందని తెలిపారు.అలాగే మండలంలోని సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వారి హాజరు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ బస్ స్టాప్ నిర్మాణం ద్వారా ప్రయాణికులకు వర్షం, ఎండల నుంచి రక్షణ లభించడంతో పాటు, సురక్షితంగా వేచి ఉండేందుకు అనుకూల వాతావరణం ఏర్పడింది. గ్రామ ప్రజలు ఐటీసీ సంస్థకు మరియు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.



# కోరుట్ల పట్టణ బీజేపీ పార్టీ అధ్యక్షుడిగా కస్తూరి లక్ష్మీ నారాయణ

**కోరుట్ల, నేషనలిస్ట్ వాయిస్**



కోరుట్ల నియోజకవర్గ నాయకుడు డా, అనూప్ రావు నివాసంలో నిర్వహించిన సమావేశంలో నూతన అధ్యక్షుడిగా 11వ వార్డ్ కౌన్సిలర్ కస్తూరి లక్ష్మీ నారాయణ ను జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, డా, అనూప్ రావు రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ అధ్యక్షుడి నియామక పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని మున్సిపల్ లో బీజేపీ గొంతు బలంగా వినిపించాలని అన్నారు , అధ్యక్షుడిగా ఎన్నికైనలక్ష్మీ నారాయణ మాట్లాడుతు నాపై నమ్మకం ఉంచి నన్ను పట్టణ అధ్యక్షుడిగా నియమించిన ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు,అనూప్ రావు, మరియు రుద్ర శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలియ చేస్తూ కోరుట్ల పట్టణంలో ప్రతి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతానని ప్రతి ఒక్క కార్యకర్తని నాయకున్ని కలుపుకొని పని చేస్తానని తెలిపారు , ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ 27 వ వార్డు కౌన్సిలర్ తిరుమల వాసు మెట్పల్లి పట్టణ 26 వార్డు కౌన్సిలర్ మరియు పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు చెట్లపెల్లి సాగర్ ఎర్ర రాజేందర్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనికెల నవీన్ మెట్పల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి సంకట విజయ్ బీజేవైఎం పట్టణ ఉపాధ్యక్షులు రాగం శెట్టి సాయి కృష్ణ సీనియర్ నాయకులు తులసి కృష్ణ బేక్కం అశోక్ రాధారావు సత్యనారాయణ బీజేవైఎం నాయకులు ప్రేమ్ సాగర్ రాహుల్ మరియు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన "త్రివేణి" డైరెక్టర్ డాక్టర్ వీరేంద్ర చౌదరి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 20**

స్థానిక త్రివేణి పాఠశాలలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదర సోదరీమణులకు అత్యంత పవిత్ర మాసమని,ఆకలిని త్యాగాన్ని అర్థం చేసుకుంటూ దైవానికి దగ్గరయ్యేలా చేస్తుంది అని, అలాగే సమాజంలో శాంతి సోదర భావాన్ని, పరమత సహనాన్ని పెంపొందిస్తుందని, ఈ మాసంలో చేసే రోజా, దానధర్మాల వల్ల ఆధ్యాత్మిక ప్రయోజనం చేకూరుతుందని తెలియజేస్తూ ముస్లిం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులంతా ఖురాన్ ఆవిర్భవించిందని, నెలరోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఆచరించి, దైవ ప్రార్థనలు దానధర్మాలు చేస్తూ ఆత్మీయతను, క్రమశిక్షణ పెంపొందించుకుంటారని, చివరి రోజు నెలవంకను చూసి ఈద్ ఉల్ ఫితర్(రంజాన్) జరుపుకుంటారని, పండగ రోజు రుచికరమైన సేమియా (షేర్ కుర్మా) అందరికీ పంచుతూ ఒకరికొకరు ఆలింగనాలు చేసుకుంటూ, ఆత్మీయత చాటుతూ, శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి కళాశాల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర్రావు, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు , మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.









# సర్వేనెంబర్ 950 లో ఇండ్లను నిషేధిత జాబితా నుండి తొలగించాలి




**నేషనలిస్ట్ వాయిస్మోట కొండూరు మండలం మార్చి 20**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మోటకొండూర్ మండల కేంద్రంలో,శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా మండల కేంద్రంలో నిర్వహించారు.22ఫా,ఫాజు, 1908.ఫాజు ఫాజు 1977 ప్రకారం 950 సర్వే నెంబర్లో గల ఇండ్లను భూములను ప్రోహి బిట్ లోపెట్టినందున అట్టి ఇండ్లను,భూములను నుండి తొలగించాలని అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా చేశారు.అనంతరం మూటకొండూర్ తహసిల్దారు ను కలసి అట్టి భూములను ప్రోహి బిట్ నుండి తొలగించాలని వినతిపత్రం



సమర్పించారు.ఈ వేసవి కాలం అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపు ఇట్టి భూములు,ఇళ్లస్థలాలపై నిషేధాన్ని ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ను నియోజకవర్గంలో ఎక్కడ తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిరబోయిన నర్సింగ్ యాదవ్,మండల్ పార్టీ సెక్రటరీ జనరల్ జీవికల పల్లి వెంకటేష్,బోట్ల మహేష్ బోట్ల పాండు,లింగం,జాంగిర్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లొ బీసీలకు అన్యాయం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 20, పినపాక ప్రతినిధి.**



ఇ రోజు ప్రవేశ పెట్టిన బడ్జెట్ లొ బి సి లకు అన్యాయం చేశారు. ఇవ్వాళ బడ్జెట్ ఎలా ఉంది అంటే. రాష్టం లోనే అత్యధికంగా ఉన్న జనాభా బిసిలు. 65/శాతం ఉన్నా బిసి జనాబకు. కేవలం 3.760కోట్లు బిసి జనాభాకు తగ్గట్టు లేదు బిసిలను గుర్తించ్చింది మీమే కుల ఘన న చేచింది మి మే అని చేపిన కాంగ్రెస్ పార్టీ ఇ రోజు బడ్జెట్ లొ మాత్రం చిన్న చూపు చూసింది. కింద గిచ్చి పైన నవ్వమన్నట్టు ఉంది. బిసిల మీద సవతి ప్రేమ చూపిస్తూ ఉన్నారు. ఒక్క సారి మిరు ఆలోచన చేయండి మీరు బిసిలకు ఇచ్చిన బడ్జెట్ పంచితే జుట్టుకు వెయ్యి రిపాయలు రావు గవర్నమెంట్ కు ఆదాయం తెచ్చేది మిము మిమ్ములను రాజకీయ పీఠం మీద కూర్చో పెట్టేది మా బిసిలు పంచే కాడికి వచ్చే వరకు. మాకు పిరికెడు మికు దోచేడు ఇదా బడ్జెట్. మా బి సి పిల్లలకు కుల వృత్తులు లేఖ ఉద్యోగలు లేఖ రాజకీయలలో సరైన రిజర్వేషన్ లేఖ కనీసం బడ్జెట్ లొ కూడ ఇంత అన్యాయం చేస్తే ఎలా వచ్చే రోజులల్లో మిరు మా బిసిల కోపానికి గురికాకతప్పదు. జై బిసి. మి సోమేశ్వర్ గౌడ్. బి సి జె ఏ సి రాష్ట్ర కార్యదర్శి రెండు జిల్లాల ఇన్ ఛార్జ్,బుర్ర సోమేశ్వర్ గౌడ్. జాజుల శీనన్న పాల్గొన్నారు.

# ఘనంగా ఉగాది వేడుకలు

**కోరుట్ల, నేషనలిస్ట్ వాయిస్**

పట్టణంలోని కల్లూరు రోడ్డులో గల గ్లోబల్ హైట్స్ హై స్కూల్ లొ మన భారతీయ సనాతన ధర్మ తెలుగు నూతన సంవత్సరమైన ఉగాది పండుగ పురస్కరించుకొని నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడం జరిగింది. షడ్రుచుల కలయికతో ఉగాది పచ్చడి చేయించి దాని యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు మన పండుగలు ప్రకృతి లొ వచ్చే మార్పులకు మరియు ఆరోగ్యానికి ఎలా సంబంధం ఉంటుందో వివరించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గట్ల లక్ష్మి, అకాడమిక్ డైరెక్టర్ గట్ల ప్రకాష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# పఠాన్ నన్నే ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళలకు నిత్యావసర సరుకులు

**రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పగడాల నాగరాజు**

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 2**

రంజాన్ ఉపవాస పర్వదినం సందర్భంగా 32 వ డివిజన్లో బీ ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పఠాన్ నన్నే ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళలకు నిత్యావసర సరుకులు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఖమ్మం నగర బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు,మాజీ మార్కెట్ చెర్మన్ గుండాల కృష్ణ ,మాజీ సుడా చెర్మన్ బచ్చు విజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా తోఫా అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వం గడిచిన పది సంవత్సరాల కాలంలో మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. ప్రతి పేద ముస్లిం కుటుంబానికి రంజాన్ తోఫా అందించడంతో పాటు "షాదీ ముబారక్" పథకం ద్వారా పేద కుటుంబాల బాలికల వివాహాలకు ఆర్థిక సహాయం అందించిందని పేర్కొన్నారు.మసీదుల నిర్మాణం, అభివృద్ధికి నిధులు కేటాయించడం, ఇమామ్‌లు మరియు ముయజ్జిన్‌లకు గౌరవ వేతనాలు పెంచి ఇవ్వడం ద్వారా మైనారిటీల పట్ల ప్రభుత్వానికి ఉన్న కట్టుబాటు స్పష్టమైందని చెప్పారు. మైనారిటీ విద్యార్థుల కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి, విదేశీ విద్యకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేసిందని వివరించారు.అలాగే ఉర్దూ భాష అభివృద్ధికి చర్యలు తీసుకోవడం, హజ్ యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, స్వయం ఉపాధి కోసం రుణాలు, సబ్సిడీలు అందించడం వంటి పలు కార్యక్రమాలు చేపట్టి మైనారిటీల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడిందని తెలిపారు.అంతేకాకుండా మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ తమ సొంత ఖర్చులతో ప్రతి మసీదు పరిధిలోని పేద ముస్లిం కుటుంబాలకు సేమియా కిట్లను పంపిణీ చేయడం ద్వారా ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిలిచిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, నావరపు సతీష్ ,నావరపు ఈశ్వర్ ,కూచిపూడి కిషోర్ ,సురేపెల్లి ఉపేందర్ ,సురేపెల్లి నాగేశ్వరావు ,డోన్ వాన్ శ్రీను ,బిషప్ ,భారత్ ,నరాల సాయి ,ప్రశాంత్ మాజీత్ కమిటీ నెంబర్ గౌస్ , ఎస్కే ఖాజాబీ , ఎస్కే శేరీఫా ఎస్కే హిబ్రహీం , ఎస్కే నాగుల్



# ఖమ్మం గడ్డపై పేదల ఇళ్ల కూల్చివేత వెనుక భారీ కుట్ర

311 మందికే ఇళ్లా? మిగిలిన పేదల మాటేమిటి?.
భూదాన్ భూముల్లో పేదలకు పక్కా ఇళ్లు నిర్మించాలి.
ఆరు గ్యారంటీలు 'సున్నా'.. కమీషన్లు 'మిన్న'.
ఖమ్మం నుంచే కాంగ్రెస్ పతనం ప్రారంభం.
బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు.
ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో ఆందోళన.
కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై కలెక్టర్‌కు బీజేపీ వినతి పత్రం.

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 20:**

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికొదిలేసి పేదల పాలిట శాపంగా మారిందని భారతీయ జనతా పార్టీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. ఖమ్మం గడ్డపై పేదల ఇళ్ల కూల్చివేత వెనుక భారీ కుట్ర దాగి ఉందని, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే ప్రభుత్వం ఈ దుర్మార్గానికి ఒడిగట్టిందని బీజేపీ ఆరోపించింది. శుక్రవారం ఖమ్మం కలెక్టరేట్ వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన భారీ ఆందోళన కార్యక్రమం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలకు వేదికగా నిలిచింది. దివాళా తీసిన ఆర్థిక వ్యవస్థ, ఇళ్లు కోల్పోయి రోడ్డున పడ్డ నిరుపేదల ఆక్రందనల నడుమ ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ బీజేపీ శ్రేణులు కదంతొక్కాయి. పార్టీ జెండాలు చేత పట్టి కాంగ్రెస్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఆందోళన అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీఎత్తున కలెక్టర్ కు వెళ్లి నినాదాలు చేశారు.అనంతరం జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు.

**పేదల ఇళ్లపై ప్రతాపం - పాలకుల కమీషన్ల దాహం**

పేదలు ఎంతో కష్టపడి తమ రక్తాన్ని చెమటగా మార్చి ఖమ్మం నగర సమీపంలోని భూదాన్ యజ్ఞ బోర్డు భూముల్లో నిర్మించుకున్న ఇళ్లను ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడంపై ఆందోళనకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకుల అండదండలతో పేదల పొట్టకొట్టడం దారుణమని బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు మండిపడ్డారు. ఇళ్లను కూల్చివేసిన అనంతరం కేవలం 311 మందిని మాత్రమే అర్హులుగా చూపిస్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆడుతున్న నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని, మరి మిగిలిన నిరుపేదల పరిస్థితి ఏమిటని వారు సూటిగా ప్రశ్నించారు. తక్షణమే భూదాన్ భూముల్లో ఇళ్లు కోల్పోయిన పేదలందరికీ పక్కా ఇళు నిర్మించి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

**ఆరు గ్యారంటీలు సున్నా.. అవినీతి మిన్న**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, 420 కల్లబొల్లి హామీలతో ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చిందని బీజేపీ నాయకులు విమర్శించారు. పదవి చేపట్టి ఇన్నాళ్లవుతున్నా ఏ ఒక్క హామీని కూడా చిత్తశుద్ధితో అమలు చేసిన దాఖలాలు లేవని, రైతులు, మహిళలు, నిరుద్యోగులు, వృద్ధులకు ఇచ్చిన వాగ్దానాలను గాలికి వదిలేసి నట్టేట ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు రాష్ట్ర ఆదాయ వనరుల విషయంలో ప్రభుత్వం చెబుతున్న లెక్కలకు, వాస్తవాలకు పొంతన లేదని వారు ఎండగట్టారు. 2.3 లక్షల కోట్ల ఆదాయం వస్తుందని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం, ప్రస్తుతం కేవలం 1.4 లక్షల కోట్లకు పరిమితం కావడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాళా తీయడానికి సంకేతమని విశ్లేషించారు. అప్పుల కోసం పాకులాడుతున్న ప్రభుత్వం, కాంట్రాక్టుల్లో 40 శాతం కమీషన్లకు ప్రాధాన్యత ఇస్తోందని సంచలన ఆరోపణలు చేశారు.





**ఖమ్మం నుంచే కాంగ్రెస్ పతనానికి నాంది**

నిరుపేదల ఉసురు తగిలిన కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభమవుతుందని బీజేపీ నాయకులు జోస్యం చెప్పారు. పేదలకు న్యాయం జరిగే వరకు, ప్రభుత్వం తన హామీలను నెరవేర్చే వరకు తమ పోరాటం ఇక్కడితో ఆగిపోదని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో బీజేపీ చేపడుతున్న ఈ ఆందోళన కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని, ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తికి ఇది అద్దం పడుతోందని వివరించారు. ఈ ప్రజా ఉద్యమానికి ఈటల రాజేందర్, బండి సంజయ్, కిషన్ రెడ్డి వంటి రాష్ట్ర అగ్రనాయకత్వం పూర్తి మద్దతు ఉందని, రేవంత్ రెడ్డి మెడలు వంచైనా ప్రజల హక్కులను కాపాడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ధర్నా చౌక్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ కు చేరుకుని ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ, కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తిచూపుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుల్లారావు యాదవ్, నాయకులు నున్నా రవికుమార్, రవిరాథోడ్,గుత్తా వెంకటేశ్వర్లు, మందడపు సుబ్బారావు,, రామ్మెట్టి నాగేశ్వరరావు, కుంచెం కృష్ణారావు, వక్కలంక సుబ్రమణ్యం, మేకల నాగేందర్, మంద సరస్వతి,రజిని రెడ్డి, ఏలూరి నాగేశ్వరరావు, మణి, ఇవి రమేష్, జ్వాల నరసింహారావు, గడిల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# నవోదయలో ప్రగతి ప్రభంజనం

## గాంధీ నగర్, సారపాక యువకుడు

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 20, పినపాక ప్రతినిధి.**

17వ తేదీన విడుదల చేసిన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఓవరాల్ 4వ ర్యాంక్ సాధించిన బర్ల అయాన్ వేదిక్ (తండ్రి: బర్ల రామకృష్ణ, తల్లి: విజయ లక్ష్మి ), గాంధీనగర్, సారపాకకు చెందిన విద్యార్థి అని తెలియజేయడంలో మాకు (ప్రగతి) ఎంతో గర్వంగా ఉంది అని పాఠశాల కరెస్పాండెంట్ సానికొమ్ము చైతన్య ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం లో కొనియాడారు. ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైతన్య, అయానుహృదయపూర్వకంగా అభినందిస్తూ, అతని కృషిని ప్రశంసించారు. అలాగే అతని విజయానికి తోడ్పడిన తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. అతను భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.అలాగే పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసన్న అయాన్ వేదిక్‌ను కొనియాడుతూ, అతను ఎల్లప్పుడూ కృషి, పట్టుదలతో చదువులో ప్రతిభ కనబరిచే విద్యార్థి అని పేర్కొన్నారు. ఈ విజయం అతని కుటుంబానికి, పాఠశాలకు మరియు సమాజానికి గౌరవాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. నవోదయ పాఠశాలలో చదవడం గొప్ప అవకాశమని, తాను కూడా నవోదయ పాఠశాల విద్యార్థినని తన జ్ఞాపకాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా అయాన్ వేదిక్ మరియు వారి తల్లిదండ్రులను బొకే , శాలువా, మెమెంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన

## స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్

**నేషనలిస్ట్ వాయిస్‌యాదాద్రి**

**భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 20**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని శుక్రవారం, మసీదులో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాసం (రోజా)ఉంటున్న ముస్లిం సోదర సోదరీమణులకు ఆత్మకూరు గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,మాజీ సర్పంచ్ ప్రతి కంఠం పూర్ణచందర్ రాజు, ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, కోరె బిక్షపతి,నాతి రాజు గౌడ్, ఎండి అజీమ్,రంగ సత్యనారాయణ గౌడ్,వార్డు మెంబర్ సోములు బొబ్బలి ఇంద్రారెడ్డి,బబ్బురి శివలింగం,లోడి శంకర్ గౌడ్, ఎలిమినేటి ఎలేందర్,పైళ్ల ప్రశాంత్,మాద సత్తయ్య గౌడ్ లోడి మధు గౌడ్,కదిరే నవీన్ బీసు శ్రీహరి,షానూర్, కాజా, మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# పార్టీ సీనియర్ నాయకులని గుర్తించి పదవులు ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 20**

పార్టీని నమ్ముకున్న వారికి పదవులు వాటి అంతట ఆవే వస్తాయి అనటానికి చిన్న ఉదాహరణ ఈ నియామకం. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు 3 టౌన్ ప్రాంత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులని గుర్తించి మరీ పదవులు ఇచ్చినందుకు వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు.ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీలో ఉపాధ్యక్షులుగా తుమ్మలూరి లక్ష్మీనరసింహారావు, అధికార ప్రతినిధిగా కల్వకుంట్ల గోపాల్, సెక్రటరీలుగా బోజడ్ల సత్యనారాయణ కళిమెల్ల భద్రం తదితర 3 టౌన్ ప్రాంత సీనియర్ కాంగ్రెస్ నాయకులకు సముచిత స్థానం ఇచ్చి గౌరవించిన మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు కి, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి, జిల్లా పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ కి ధన్యవాదములు. నూతనంగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు పార్టీ నీ అంటిపెట్టుకుని కష్టాలు అనుభవించిన వారికే రాబోయే ఎన్నికలలో అవకాశం ఇస్తారంటానికి మచ్చు తునక ఈ నియామకం









# జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించినందుకు ధన్యవాదాలు!

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 20**



దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తున్న నాకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అవకాశం కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా నా నియామకానికి సహకరించి, నాపై నమ్మకం ఉంచిన సత్తుపల్లి నియోజకవర్గంగా. ఎమ్మెల్యే మట్ట రాగమై దయనందు కి ,స్టేట్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయనందు విజయ్ కుమార్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కి ,జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ కి పేరుపేరునా నా ప్రత్యేక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, నాయకుల మార్గదర్శకత్వంలో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి నా శాయశక్తులా కృషి చేస్తున్నానని ఈ సందర్భంగా తెలియజే. స్తున్నాను పుచ్చకాయల సోమిరెడ్డి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

# జిల్లా ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు

## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పసియోద్దీన్

**శంషాబాద్. మార్చ్ 20. నేషనలిస్ట్ వాయిస్.**

శనివారం రంజాన్ ఈద్ నిర్వహించుకుంటున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ పసియుద్దిన్ ప్రకటించారు. నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు విజయవంతంగా ముగించుకుని శనివారం ఆనందోత్సవాలతో భక్తిశ్రద్ధలతో సామూహిక ప్రార్ధనలు చేసి ఒకరికొకరు ఈద్ ముబారక్ చెబుతున్న సందర్భంగా జిల్లా ప్రజలకు ప్రజాప్రతినిధులకు అధికారులకు మొహమ్మద్ పసియుద్దిన్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరు సోదర భావంతో సంతోషంగా రంజాన్ జరుపుకోవాలని కోరారు.



# చండూరు మెయిన్ రోడ్డు పై ఫ్లెక్సీలు నిషేధం

**నేషనలిస్ట్ వాయిస్‌చండూరు మండలం మార్చి 20**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలోని మెయిన్ రోడ్డు డివైడర్ కు రెండువైపులా,డివైడర్ మధ్యలో ఎటువంటి ఫ్లెక్సీలను పెట్టకూడదని మున్సిపాలిటీ పాలకవర్గం నిర్ణయం తీసుకుంది. మెయిన్ రోడ్డు వెంట,డివైడర్ పైన, యు టర్నింగ్ లలో, రోడ్డు మలుపులలో ఫ్లెక్సీలు పెట్టడం వల్ల యాక్సిడెంట్లు అవుతున్నాయని మున్సిపాలిటీ పాలకవర్గానికి ప్రజలు ఫిర్యాదు చేయడం వలన మున్సిపాలిటీ పాలకవర్గం ఈ నిర్ణయం తీసుకున్నది.మెయిన్ రోడ్డు వెంట వున్న డ్రైనేజీ బయటి భాగంలో మాత్రమే ఫ్లెక్సీలు పెట్టుకోవాలని, మెయిన్ రోడ్ లో,డివైడర్లలో ఎటువంటి ఫ్లెక్సీలు పెట్టరాదని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసుల,వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, మున్సిపల్ కమిషనర్ ఎల్ మల్లేశం ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఒకవేళ ఫ్లెక్సీలు పెట్టినట్లయితే ఫ్లెక్సీ షాప్ ల యాజమాన్యాలపై,ఫ్లెక్సీలు చేయించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి చంద్ర శేఖర్,బుషిపాక వాసు, సామ సుజాతయాదిరెడ్డి,జెల్ల ధనమ్మ శ్రీనివాస్,కొండ్రెడ్డి మధు, కోడి సుష్మా వెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్,కటకం రమేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీలపై బడ్జెట్లో చవితి ప్రేమ చూపిన తెలంగాణ ప్రభుత్వం

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 20, పినపాక ప్రతినిధి.**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మల్లెల వీరనారాయణ, ఉపాధ్యక్షుడు రవి, పటేల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు స్రవంతి,బూర్గంపాడు మండల అధ్యక్షులు రామకృష్ణ మరియు అశ్వాపురం మండల అధ్యక్షులు విలాసాగరం కోటేశ్వరరావు గారు తెలంగాణ బీసీ బడ్జెట్ ఖండిస్తూ ఇ రోజు ప్రవేశ పెట్టిన బడ్జెట్ లొ బి సి లకు అన్యాయం చేశారు. ఇవ్వాళ బడ్జెట్ ఎలా ఉంది అంటే. రాష్టంలోనే అత్యధికంగా ఉన్న జనాభా బిసిలు. 65/శాతం ఉన్నా బిసి జనాబకు. కేవలం 3.760కోట్లు బిసి జనాభాకు తగ్గట్టు లేదు బిసిలను గుర్తించ్చింది మీమే కుల ఘన న చేచింది మీమే అని చేప్పిన కాంగ్రెస్ పార్టీ ఈ రోజు బడ్జెట్ లొ మాత్రం చిన్న చూపు చూసింది. కింద గిచ్చి పైన నవ్వమన్నట్టు ఉంది. బిసిల మీద సవతి ప్రేమ చూపిస్తూ ఉన్నారు. ఒక్క సారి మీరు ఆలోచన చేయండి మీరు బిసిలకు ఇచ్చిన బడ్జెట్ పంచితే జుట్టుకు వెయ్యి రూపాయలు రావు గవర్నమెంట్ కు ఆదాయం తెచ్చేది మేము మిమ్ములను రాజకీయ పీఠం మీద కూర్చో పెట్టేది మా బిసిలు పంచే కాడికి వచ్చే వరకు. మాకు పిరికెడు మికు దోచేడు ఇదా బడ్జెట్. మా బి సి పిల్లలకు కుల వృత్తులు లేఖ ఉద్యోగలు లేఖ రాజకీయలలో సరైన రిజర్వేషన్ లేఖ కనీసం బడ్జెట్ లొ కూడ ఇంత అన్యాయం చేస్తే వచ్చే రోజులల్లో మిరు మా బిసిల కోపానికి గురికాకతప్పదు అంటున్న అశ్వాపురం మండలాధ్యక్షులు విలాసాగరం కోటేశ్వరరావు తెలంగాణ రాజ్యాధికార పార్టీతోనే బీసీలకు న్యాయం జరుగుతుంది.



# వార్షిక బడ్జెట్ సమావేశంను నిర్వహించిన చండూరు మున్సిపాలిటీ

**నేషనలిస్ట్ వాయిస్-చండూరు మండలం మార్చి 20**

నల్గొండ జిల్లా చండూరు పురపాలక సంఘం కార్యాలయములోని కౌన్సిల్ హాల్ నందు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అధ్యక్షతన 2026-27 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్ పై సమావేశం శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగినది.మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మునిసిపాలిటి ఆదాయం మెరుగు పర్చుతూ, పారిశుధ్యం పనులు,ప్రజల సౌకర్యాలు, నీటి సమస్యలు దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ రూపోందించడం జరిగిందన్నారు. మునిసిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం మాట్లాడుతూ బడ్జెట్ అంచనాలు 2026-27 లో పోరుగుసేవల ఉద్యోగుల జీతాలు,పారిశుధ్య నిర్వహణ,మౌలిక సదుపాయాల కల్పన,ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం, సమీకృత సంతల అభివృద్ధి, వివిధ వార్డులలో అభివృద్ధి పనులు మరియు 10 శాతం నిధులను హరితహరం పనులకు కేటాయించడం జరిగింది. 2026-27 సం,,నికి అంచనా సాధారణ ఆదాయం రూ.2.91 కోట్లు, సాధారణ వ్యయం రూ. 2.88 కోట్లుగా ప్రవేశాపెట్టడమైంది. 2025-26 ఆర్థిక సం,,కు సవరించిన బడ్జెట్ మరియు 2026-27 ఆర్థిక సం,,కు బడ్జెట్ అంచనాలు పరిశీలించి కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించడమైనది. ఇట్టి కార్యక్రములో వైస్ చైర్ మెన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, భుషిపాక వాసు,సామ సుజాతయాదవ రెడ్డి,జెల్ల ధనమ్మ శ్రీనివాసులు,కొండ్రెడ్డి మధు,కోడి సుష్మ వెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్,కటకం రమేష్, మేనేజర్ అరుణ కుమారి, సీనియర్ అకౌంటెంట్ శృతి రెడ్డి,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అరవింద్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# చండూరు ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ సీరియస్

## వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని నల్గొండ ఎస్పీకి ఆదేశం

**నేషనలిస్ట్ వాయిస్-చండూరు/ హైదరాబాద్ మార్చి 20**

నల్గొండ జిల్లాలో సంచలనం సృష్టించిన ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్ ఆర్ సి) తీవ్రస్థాయిలో స్పందించింది. ఈ దారుణ ఘటనపై తక్షణమే విచారణ చేపట్టి, వారం రోజుల్లోగా సమగ్రమైన 'చర్యల నివేదిక' (యాక్షన్ టేకెన్ రిపోర్ట్) సమర్పించాలని నల్గొండ జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌ను కమిషన్ ఆదేశించింది.

**వివరాల్లోకి వెళ్తే..**

న్యాయవాది వినోద్ హిందుస్థానీ అందించిన ఫిర్యాదు మేరకు కమిషన్ ఈ కేసును విచారణకు స్వీకరించింది. ఈ నెల 15వ తేదీ సాయంత్రం 5 గంటల ప్రాంతంలో నల్గొండ జిల్లా చండూరు బీజేపీ కార్యకర్తలు దోటి కిరణ్ సహా మరో ఏడుగురిపై కొందరు పథకం ప్రకారం దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఘోరం జరిగి 48 గంటలు గడిచినా పోలీసులు నిందితులను అరెస్టు చేయలేదని వినోద్ హిందుస్తానీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు.

**కమిషన్ ఆదేశాలు ఇవే..**

( కేసు నెంబర్ -210/36/7/2026): బాధితుల ఫిర్యాదుపై తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి ఈ కేసులో తీసుకున్న చర్యల నివేదికను ఆంగ్లంలోకి అనువదించి ఒక వారం లోపు కమిషన్‌కు పంపాలి. సంబంధిత వివరాలను హెచ్‌ఆర్‌సీ నెట్ పోర్టల్ ద్వారా మాత్రమే సమర్పించాలని, ఈమెయిల్ నివేదికలను పరిగణించబోమని కమిషన్ స్పష్టం చేసింది. నిందితులపై కఠిన చర్యలు తీసుకుని, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కమిషన్ తన ఉత్తర్వుల్లో పేర్కొంది.






# మొట్లపల్లిలో నకిలీ బాబా బండారం బట్టబయలు లక్షల రూపాయల మోసం

## మహిళలపై దుర్వినియోగ ఆరోపణలు నిందితుడు అదుపులో

**పెద్దపల్లి జిల్లా, మార్చి 20:**

కాల్వా శ్రీరాంపూర్ మండలం మొట్లపల్లి గ్రామంలో నకిలీ బాబాగా నటిస్తూ అమాయక ప్రజలను మోసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. అనిల్ అనే వ్యక్తి తాను దైవశక్తులు కలిగిన వాడినని చెప్పుకుంటూ గ్రామస్తులను నమ్మబలికి భారీగా డబ్బులు దోచుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనలో బాధితులుగా గోనె రాజారాం, బందెల కమల, మల్లయ్య తదితరులు ముందుకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదుల మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించారు. ప్రాథమిక దర్యాప్తులో అనిల్ పలు రకాల మోసాలకు పాల్పడినట్లు తేలింది. సంతానం కలిగిస్తానని నిమ్మరసం ఇచ్చి మోసం చేయడం, గుప్తనిధులు బయటకు తీసి ధనవంతులను చేస్తానని నమ్మించడం, అనారోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు తొలగిస్తానని చెప్పి ప్రత్యేక పూజలు నిర్వహించడం వంటి పేర్లతో ప్రజలను వలలో వేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. అంతేకాకుండా, మహిళలను లైంగికంగా కలిస్తే దైవశక్తులు సంక్రమిస్తాయని చెప్పి దుర్వినియోగానికి పాల్పడిన ఘటనలు కూడా బయటపడటం సంచలనం రేపుతోంది. ఈ కేసులో పోలీసులు సుమారు రూ. 26 లక్షల నగదు, పూజా సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే నిందితుడి రెండో భార్య సుజిత పేరిట రూ. 1.30 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉన్నట్లు గుర్తించారు.



గ్రామంలో ఈ ఘటన కలకలం రేపగా, మరిన్ని బాధితులు ముందుకు వచ్చే అవకాశముందని పోలీసులు తెలిపారు. ఇలాంటి మోసగాళ్ల మాటలకు



లోనుకాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

# కోరుట్ల పట్టణ బీజేపీ అధ్యక్షుడిగా కస్తూరి లక్ష్మీ నారాయణ

**నేషనలిస్ట్ వాయిస్‌కోరుట్ల, మార్చి 20:**



బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యక్షుడిగా కస్తూరి లక్ష్మీ నారాయణ ఎన్నికయ్యారు. బీజేపీ కోరుట్ల నియోజక వర్గ నాయకుడు డాక్టర్ అనూప్ రావు నివాసంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో నూతన అధ్యక్షుడిగా 11వ వార్డు కౌన్సిలర్ కస్తూరి లక్ష్మి నారాయణ ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, డాక్టర్ వై. అనూప్ రావు, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ లక్ష్మినారాయణకు బీజేపీ పట్టణ అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ మున్సిపల్ లో బీజేపీ వాణి బలంగా వినిపించాలని సూచించారు. బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన కస్తూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుశేటా, బీజేపీ పట్టణ అధ్యక్షుడిగా నియమించిన ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, డాక్టర్ వై. అనూప్ రావు, రుద్ర శ్రీనివాస్ లకు ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేందుకు ప్రతి ఒక్కర్ని కలుపుకొని పోతానని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ 27 వ వార్డు కౌన్సిలర్ తిరుమల వాసు, మెట్పల్లి పట్టణ 26 వార్డు కౌన్సిలర్, పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్,ఎర్ర రాజేందర్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనికెల నవీన్, మెట్పల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి సంకట విజయ్, బీజేవైఎం ఉపాధ్యక్షులు రాగం శెట్టి సాయి కృష్ణ, సీనియర్ నాయకులు తులసి కృష్ణ, బెక్కం అశోక్, రాధారాపు సత్యనారాయణ, బీజేవైఎం నాయకులు ప్రేమ్ సాగర్, రాహుల్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూసాలలో ఉగాది పంచాంగ శ్రవణం వేడుకలు

**సుల్తానాబాద్ మార్చి-20 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ పరిధి పూసాల లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో పరాభవ నామ సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకొని గురువారం పూసాల హనుమాన్ నగర్ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో ఉగాది పంచాంగ శ్రవణం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి పంచాంగ శ్రవణం కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్ లు పాల్గొని, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ప్రకృతి ఎలాగైతే కొత్త చిగురు తొడుగుతుందో, ఈ నూతన సంవత్సరం కూడా ప్రజలందరి జీవితాల్లో సరికొత్త ఆశలను, ఆశయాలను చిగురింపజేయాలని ఆకాంక్షించారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి మనకు జీవితంలోని సుఖ దుఃఖాలను, లాభనష్టాలను సమానంగా స్వీకరించాలనే గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి, పచ్చని పంటలతో అన్నదాతల ఇళ్లు కళకళలాడాలని సామాజిక ఐక్యతను కాపాడుకుంటూ ముందుకు సాగడమే మన ప్రధాన లక్ష్యం కావాలన్నారు. ప్రజలందరి ఇళ్లలో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు నిండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పదమూడవ వార్డు కౌన్సిలర్ సిద్ధ తిరుపతి, పద్నాలుగవ వార్డు కౌన్సిలర్, వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, పదిహేనవ వార్డు కౌన్సిలర్ గాదాసు మంజుల రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, సాయిరి మహేందర్, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పురం హరికిషన్ రావు, శంభు లింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ వేగోళం శంకర్ గౌడ్, చొప్పరి సుమన్, మత్స్యశాఖ పారిశ్రామిక సహకార సంఘం వైస్ ప్రెసిడెంట్ చొప్పరి శ్రీనివాస్, డైరెక్టర్ ఉస్తేం లక్ష్మీనారాయణ, పురం రవీందర్ రావు, పురం ప్రకాష్ రావు,గుర్రం కనుక భూషణం, చొప్పరి లక్ష్మీరాజశీ, ఆగండ్ల శంకర్, కొలిపాక రమేష్, పూసాల సంతోష్, పూసాల అంజయ్య, శంభు లింగేశ్వర స్వామి దేవాలయం డైరెక్టర్ పిట్టల రమేష్, వేగోళం మధుకర్, చొప్పరి రాజు, వేగోళం కరుణాకర్, ఉస్తేం రవి, వడాల శేఖర్,పెగడ రాజమౌళి, జూలూరి నాగరాజు, మొగిలి, అనిల్ రాములు, గ్రామ ప్రజలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..





# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా భీమా చెక్కు అందజేత

**పెద్దపల్లి జిల్లా, మార్చ్ 20, నేషనలిస్ట్ వాయిస్‌ప్రతినిధి:**


టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన ఉల్లి శ్రీను అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబానికి భీమా సాయం అందించారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కాల్వ శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నామినీ అయిన భార్య ఉల్లి సుజాతకు భీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మండల ఎస్సై అమూల్య చేతుల మీదుగా రూ. 3,91,660/- విలువైన చెక్కును అందజేయడం జరిగింది. ఉల్లి శ్రీనివాస్ జీవితం భీమా పాలసీ కింద రూ. 25,073/- ప్రీమియం చెల్లించి కేవలం రెండు నెలలకే మృతి చెందడం బాధాకరం. అయినప్పటికీ, కంపెనీ నిబంధనల ప్రకారం పూర్తి భీమా మొత్తాన్ని కుటుంబానికి అందించడం గమనార్హం. ఈ కార్యక్రమంలో డీజీఎం సతీష్, ఆర్ఎం వెంకట్రాజ్యం, బ్రాంచ్ మేనేజర్ బుర్ర అఖిల్, ఎగ్జిక్యూటివ్ పుదారి శివప్రసాద్ పాల్గొన్నారు. అలాగే మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్, గ్రామ సర్పంచ్ బొడ్డు తిరుపతి, ఉప సర్పంచ్ అఫజల్, వార్డ్ సభ్యులు, డివో సుమతి, బేతు రాజు, బుర్ర చిరంజీవి, అల్లంల రాజు, రజిత మరియు బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్‌లు, సేల్స్ ఆఫీసర్లు పాల్గొని కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు, అనుకోని పరిస్థితుల్లో భీమా ఎంతగానో కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇస్తుందని తెలిపారు. ప్రజలు జీవిత భీమా పాలసీలు తీసుకోవడం ద్వారా తమ కుటుంబ భవిష్యత్తును భద్రపరచుకోవాలని సూచించారు.



# పందుల స్వైర విహారం

## పందుల పెంపకం దారులకు విజ్ఞప్తి : కాసాల

**నేషనలిస్ట్ వాయిస్-చండూరు మండలం మార్చి 20**



నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ పరిధిలో పందుల సంచారం అధికమైందని, పందుల సంచారంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పెంపకం దారులు చండూరు మున్సిపాలిటీ పట్టణానికి దూరంలో పెంచుకునేందుకు తగు వసతులను ఏర్పాటు చేసుకోవాలని బిజెపి కిసాన్ మోర్చా నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి పందుల పెంపకం దారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చండూరు పట్టణంలో జన నివాసాల మధ్యన పందులు సంచరిస్తూ,పలు సందర్భాల్లో అవి చనిపోయి కుళ్ళిపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయని వాటిపై వాలే ఈగలు ఇండ్లలో కొచ్చి వంట పాత్రలపైన వాలుతున్నాయని దీంతో ప్రజలు అనారోగ్య పాలయ్యే పరిస్థితులు దాపరించాయని తెలిపారు. మరొకపక్క పందులు పట్టణ చుట్టూరా ప్రాంతాల్లో విచ్చలవిడిగా సంచరిస్తూ రైతులు వేసుకున్నటువంటి పంటలను సైతం నాశనం చేస్తున్నాయని పేర్కొన్నారు.

# డ్రైనేజీ శుభ్రతపై సర్పంచ్ ప్రత్యేక దృష్టి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 20**



ముచ్చర్ల గ్రామంలో పారిశుధ్యంపై సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. శుక్రవారం గ్రామ పరిధిలోని డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని స్వయంగా పర్యవేక్షిస్తూ శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టించారు. గ్రామంలో ఇటీవల వర్షాల కారణంగా డ్రైనేజీలు మురికి నీటితో నిండిపోవడంతో దుర్వాసన, దోమల సమస్యలు పెరిగిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నారు. కార్మికులతో కలిసి డ్రైనేజీలను పూర్తిగా శుభ్రం చేయించి, నీటి ప్రవాహం సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా నిర్ణీత ప్రదేశాల్లో వేయాలని సూచించారు. ఆరోగ్యకరమైన గ్రామ నిర్మాణానికి ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు. గ్రామస్తులు సర్పంచ్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి చర్యలు కొనసాగించాలని కోరుతున్నారు. గ్రామాన్ని శుభ్రంగా, ఆరోగ్యవంతంగా మార్చేందుకు పంచాయతీ తరఫున మరిన్ని చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

# అట్టహాసంగా గద్దర్ ఫిల్మ్ అవార్డులు

## ఉగాది రోజు సిఎం రేవంత్ చేతుల మీదుగా ప్రదానం తారల రాకతో పులకించిన చిత్రసీమ

ఉగాది సందర్భంగా గద్దర్ తెలంగాణ సినీ అవార్డులు వేడుక అంగరంగ వైభవంగా సాగింది. చిత్రసీమ మొత్తం తరలిరావడంతో సంబరాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ సినీ పురస్కారాల్ని ఏర్పాటు చేసి రెండేళ్లుగా ఘనంగా ప్రదానం చేస్తోంది. ఉగాది అనగానే గతంలో తెలుగు ప్రేక్షకులు.. చిత్రసీమ సినీ పురస్కారాల పండగని గుర్తు చేసుకొనేది. పలు కారణాలతో మధ్యలో పద్నాలుగేళ్లపాటు ఈ పురస్కారాలకు నోచుకోలేకపోయింది తెలుగు సినిమా. గతేడాది నుంచి సినిమా రంగంలోని ప్రతిభకు పట్టం కడుతూ... ఉత్తమ చిత్రాల రూపకల్పన కోసం ప్రోత్సాహాన్ని అందించడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ సినీ పురస్కారాల్ని ప్రదానం చేస్తోంది. గత ఆనవాయితీ మేరకే ఈసారి ఉగాది సందర్భంగానే గద్దర్ సినీ పురస్కారోత్సవం - 2025 వేడుకని నిర్వహించడం విశేషం. తెలుగు సంవత్సరాది రోజున... పురస్కారాల్ని చేతపట్టి సినీ తారలు, సాంకేతిక బృందాలు, దర్శక నిర్మాతలు మురిసిపోయారు. దక్షిణాది తారలతోపాటు... హిందీ తారలూ ఈ వేడుకలో పాల్గొని ప్రధాన ఆకర్షణగా నిలిచారు.సాంస్కృతిక కార్యక్రమాలు, జ్యోతిప్రజ్వలనతో ప్రారంభమైన ఈ వేడుక ఆద్యంతం సందడిగా సాగింది. అలనాటి తారలు సావిత్రి, శ్రీదేవి, సౌందర్య తదితరుల్ని గుర్తు చేస్తూ... కథానాయిక నిధి అగర్వాల్ వేదికపై చేసిన నృత్యాలు, గాయని మంగ్లీ ఆటాపాట, 'నాగబంధం'లోని నమోరే పాటకు నభా నటేశ్, దక్ష నాగర్కర్ నృత్యాలు, దేవిశ్రీప్రసాద్ హుషారెత్తించేలా పాడిన పాటలు, ఆయన మార్క్ సంగీత ప్రదర్శనలు వేడుకకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలుగుసినీ తారలు, పురస్కార గ్రహీతలతోపాటు హిందీ నుంచి వచ్చిన మాధురీ దీక్షిత్, జెనీలియా, రితేశ్ దేశ్‌ముఖ్ సందడితో వేడుక కళకళలాడింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పర్యటక శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు, టీఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, ఎఫ్.డి.సి ఎండీ సీహెచ్ ప్రియాంక తదితరులు విజేతలకు పురస్కారాల్ని ప్రదానం చేశారు. సాయిప్రసాద్ (తండ్రి రమేశ్ ప్రసాద్ బదులుగా, రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డు), సుద్దాల అశోక్ తేజ (సి.నారాయణరెడ్డి ఫిల్మ్ అవార్డు), అశ్వినీ దత్ (నాగిరెడ్డి చక్రపాణి అవార్డు), కమల్‌హాసన్ (సింగీతం శ్రీనివాసరావుకు బదులుగా, బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు) దక్కించుకున్నారు. సిఎంరేవంత్‌రెడ్డి, రామ్‌చరణ్ చేతుల మీదుగా పురస్కారం స్వీకరిస్తున్న నాగచైతన్య, రష్మిక ఉత్తమ నటి పురస్కారం అందుకోవడానికి వేదికపైకి వచ్చిన రష్మిక మందన్నని 'మా ఊరి కోడలు...' అంటూ యాంకర్ సుమకి పరిచయం చేశారు రేవంత్‌రెడ్డి. పురస్కారం అందుకున్న అనంతరం రష్మిక మాట్లాడుతూ రేవంత్ రెడ్డి చేతులమీదుగా అందుకున్న ఈ పురస్కారం ఎంతో ప్రత్యేకం. రాష్ట్ర ప్రభుత్వం నా నటనని మెచ్చి పురస్కారం ఇచ్చిందని అన్నారు. ఉత్తమ నటుడిగా పురస్కారం అందుకున్న నాగచైతన్య మాట్లాడుతూ 'పదహారేళ్ల సినీ ప్రయాణంలో ఇదెంతో ప్రత్యేకమైన గుర్తింపు. గద్దర్ గొప్ప వ్యక్తి, విప్లవకారుడు. ఆయన పేరు మీద ఏర్పాటు చేసిన ఈ పురస్కారాన్ని అందుకున్నందుకు ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, సీనియర్ కథానాయిక మాధురీ దీక్షిత్ నుంచి ఎన్టీఆర్ జాతీయ పురస్కారం అందుకున్న అనంతరం చిరంజీవి మాట్లాడుతూ 'కళాకారులకు ఎక్కడ గౌరవం దక్కుతుందో ఆ రాష్ట్రం, ఆ దేశం, ఆ రాజ్యం సుభిక్షంగా ఉంటుందని నానుడి. దాని అర్థం పరమార్థం గ్రహించి నిర్లక్ష్యానికి గురైన పురస్కారాల్ని మళ్లీ పునరుద్ధరించి, పునరుజ్జీవం పోసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు. ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటాం. మేం కలిసిన ప్రతిసారీ సినిమా గురించి, సినిమా అభివృద్ధి గురించే చర్చ ఉంటుంది. తెలుగు సినిమా, దక్షిణ భారత సినిమా అని కాదు, భారతదేశ సినిమాకు హైదరాబాద్‌ని కేంద్రంగా నిలిపేందుకు, ఆ దిశగా తెలుగు చిత్ర పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు సమాయత్తం అవుతున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. గ్లోబల్ సమ్మిట్ జరిగినప్పుడు సినిమాకి ప్రాధాన్యం కల్పించారు. చిత్ర పరిశ్రమకు చెందిన మంచి చెడులు చర్చించి సదుపాయాలు కల్పించేందుకు ముందుకొచ్చారు. సినిమావాళ్లకు అతి దగ్గరగా ఉన్నటువంటి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గద్దర్ సినీ పురస్కారాల్ని స్ఫూర్తిగా తీసుకొని, ఆ దిశగా ప్రోత్సహిస్తే యువతరం మరిన్ని సినిమాలు చేస్తుంది' అన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, కథానాయకుడు నాగార్జున చేతులమీదుగా అక్కినేని నాగేశ్వరరావు పురస్కారం అందుకున్న జయసుధ మాట్లాడుతూ 'ఏఎన్నార్‌తో ఎన్నో గొప్ప చిత్రాల్లో నటించాను.











# దురంధర్ -2 కు మంచి రెస్పాన్స్

దేశభక్తి అంశాలతో కూడిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' ఓ ట్రెండ్ సెట్ చేసింది. భారీ అంచనాల నడుమ విడుదలైన ఈ మూవీ సీక్వెల్ 'ధురంధర్ 2' కూడా బాక్సాఫీసు వద్ద దూసుకెళుతోంది. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నటుడు రాకేశ్ బేడీ ఈ విజయంపై హర్షం వ్యక్తంచేశారు. ఈ రెండు సినిమాల్లో కీలకమైన జమీల్ జమాల్ పాత్ర పోషించిన ఆయన.. తన పెర్ఫామెన్స్‌పై హీరో రణ్‌వీర్ సింగ్ ఇచ్చిన ప్రశంసను గుర్తుచేసుకున్నారు. ఈ చిత్ర బృందమంతా సెట్స్‌లో కలివిడిగా ఉండేది. నా పాత్ర షూటింగ్ పూర్తయిన రోజు.. రణ్‌వీర్ మైక్ తీసుకొని 'ఒకవేళ ఈ మూవీ రూ.1000 కోట్లు వసూలుచేస్తే.. అందులో రూ.500 కోట్లు రాకేశ్ వల్లే వస్తాయి' అని చెప్పారు. ఓ నటుడిగా ఇంతకుమించి ఏం కావాలి?' అని పేర్కొన్నారు. సీనియర్ పొలిటీషియన్‌గా నయవంచక పాత్రలో రాకేశ్ బేడీ అదరగొట్టారు. ముఖ్యంగా 'ధురంధర్ 2'లో ఈ పాత్ర ఇచ్చే ట్విస్ట్ ప్రేక్షకులకు ఓ ట్రీట్. బాలీవుడ్‌లో 47 ఏళ్ల ప్రస్థానం రాకేశ్ బేడీది. 'ధురంధర్' డైరెక్టర్ ఆదిత్యధర్ గతంలో తెరకెక్కించిన మరో హిట్ మూవీ 'ఉరి: ది సర్జికల్ స్ట్రైక్'లోనూ నటించారు. సినీప్రియుల ఆసక్తిని దృష్టిలోపెట్టుకొని 'ధురంధర్ 2'ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసిన సంగతి తెలిసిందే. తొలిరోజే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ప్రపంచవ్యాప్తంగా రూ.172 కోట్లు (గ్రాస్) వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. నెట్ పరంగా రూ.145 కోట్లు అని పేర్కొన్నాయి. ఇందులో దాదాపు రూ.100 కోట్లు హిందీలోనే రావడం గమనార్హం. పెయిడ్ ప్రివ్యూల ద్వారా రూ.40? కోట్లు వచ్చాయని తెలిసింది. నెట్ కలెక్షన్లలో ఫస్ట్‌డే అత్యధిక వసూలు చేసిన బాలీవుడ్ మూవీగా 'ధురంధర్ 2' రికార్డులు నెలకొల్పింది.



# ఉస్తాద్ భగ్ సింగ్ హిట్ టాక్ దర్శకుడు హరీష్ శంకర్ ఆనందం

**ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా బాగుందన్న అభిప్రాయం రావడం ఎంతో ఆనందాన్నిచ్చిందని దర్శకుడు**



హరీష్‌శంకర్ అన్నారు. ఆయన దర్శకత్వంలో... పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కిన చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్'. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, రవిశంకర్.వై సంయుక్తంగా నిర్మించారు. ఈ చిత్రం ఉగాది సందర్భంగా గురువారం విడుదలైంది. ఈ సందర్భంగా చిత్రబృందం విలేకర్ల సమావేశం నిర్వహించింది. దర్శకుడు మాట్లాడుతూ 'పవన్‌కల్యాణ్ అభిమానులు ఫోన్ చేసి 'అన్నా సినిమా చాలా బాగుంది' అంటున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులకూ నచ్చేలా సినిమాని మలిచాం. తొలి రోజు నుంచీ ఓ కమర్షియల్ సినిమా తీస్తున్నానని, ఒకప్పటిలా హుషారైన పవన్‌కల్యాణ్ ఇందులో కనిపిస్తారని చెబుతూ వచ్చా. సినిమా చూసినవాళ్లు ఈ సినిమాలో ఇన్ని అంశాలు ఉన్నాయని మాకు తెలియదంటూ ఆశ్చర్యపోతున్నారు. ఇందులోని ప్రతి పాత్ర బాగా పండింది. అందరికృషితోనే ఇంత మంచి సినిమా చేయగలిగాం అన్నారు. నిర్మాత నవీన్ ఎర్నేని మాట్లాడుతూ థియేటర్ల దగ్గర పండగ వాతావరణం కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అమెరికా అనే తేడా లేకుండా అన్ని చోట్లా ప్రేక్షకులు సినిమాని ఆస్వాదిస్తున్నారు. మేం ఊహించిన దానికంటే మంచి స్పందన వచ్చింది. పవన్ కల్యాణ్ వన్ మేన్ షో ఇది. హరీశ్‌శంకర్ ఎంతో బాధ్యతగా 'గబ్బర్‌సింగ్' సినిమాని మించేలా తెరకెక్కించారు. కచ్చితంగా భారీ వసూళ్లు సాధిస్తుందీ చిత్రం' అన్నారు. నిర్మాత రవిశంకర్.వై మాట్లాడుతూ 'పెద్ద హీరో నుంచి వాణిజ్య ప్రధానమైన సినిమా వచ్చి చాలా కాలమైంది. ఇందులో కుటుంబ ప్రేక్షకులు మెచ్చే అంశాలూ ఉన్నాయి. మాకు ఎప్పటికీ గుర్తుండిపోయే ఈ సినిమా విజయంపై మేం సంతోషంగా ఉన్నాం' అన్నారు. ఈ కార్యక్రమంలో కళా దర్శకుడు ఆనంద్‌సాయి, గీత రచయిత చంద్రబోస్ పాల్గొన్నారు.



# మణిరత్నం..రహమాన్ కాంబో సాయిపల్లవి, విజయ్ సేతుపతి మూవీ

దిగ్గజ దర్శకుడు మణిరత్నం తన ఆస్థాన సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్‌తో మరోసారి చేతులు కలుపబోతున్నాడు. 1992లో 'రోజా' సినిమాతో మొదలైన వీరిద్దరి అద్భుత ప్రయాణం, ఇప్పుడు 19వ సారి ఈ కొత్త సినిమాతో కొనసాగబోతోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి హీరోగా నటించబోతుండగా.. 'నేచురల్ స్టార్' సాయి పల్లవి మణిరత్నం సినిమాలో హీరోయిన్‌గా నటించబోతుంది. గత కొద్ది రోజులుగా ఈ సినిమాకు యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ పనిచేస్తారనే ప్రచారం జరిగినప్పటికీ, వాటన్నింటికీ చెక్ పెడుతూ మద్రాస్ టాకీస్ సంస్థ రెహమాన్ పేరును అధికారికంగా ప్రకటించింది. ఒక ఫీల్ గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం కోసం రెహమాన్ ఇప్పటికే ఒక పాటను కూడా సిద్ధం చేసినట్లు సమాచారం. మద్రాస్ టాకీస్ మరియు లైకా ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఈ ఏడాది జూలై నాటికి ప్రారంభం కానుంది.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656